సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి | ఆదివారం 27 మార్చి, 2016 సంపుటి : 1 సంచిక 26 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

## సచివాలయ నిర్మాణం శరవేగం

**రాజధాని ప్రతినిధి– అమరావతి :**


రాజధానిలో తాత్కాతిక సచివాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సచివాలయ పనులు మొదలై నెలరోజులు అవ్వగా నిర్మాణ పనులు ఫౌండేషన్ రిగ్గింగ్ పనులు చివరిదశకు చేరుకున్నాయి. ఇంకో వారం రోజుల్లో రిగ్గింగ్ పనులు పూర్తవుతాయని వారం తర్వాత రిగ్గింగ్‌కు సంబంధించి ఏ పనులు మిగలవని, రిగ్గింగ్ మిషనరీని ఇక్కడి నుంచి తరలించిన తర్వాత మిగతా పనులు జరుగుతాయని ఎల్‌అండ్‌టీ ఇంజనీర్లు తెలిపారు. 10000 క్యూబిక్ మీటర్లు రిగ్గింగ్ పూర్తయిన సందర్భంగా ఇంజనీర్లు, వర్కర్లు కేక్ కట్ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. దాదాపుగా 10 వేల టన్నుల ఉక్కు, 60 వేల ఘనపు మీటర్ల కాంక్రీటు వినియోగిస్తున్నారు. 19 భారీ రిగ్గులు, 15 క్రేన్లు నిరంతరం పనిచేస్తున్నాయి. వెయ్యి మంది సిబ్బంది. అహోరాత్రులు శ్రమిస్తున్నారు. అందరిదీ ఒకటే లక్ష్యం. గడువులోగా నార్మాణం పుర్తిచేయాలి.. నిన్న మొన్నటి వరకూ చీమ చిటుక్కుమన్నా వినపడేంత నిశ్శబ్ద వాతావరణ నెలకొన్న ఆ ప్రాంతం ఇప్పుడు అత్యంత సందడిగా మారింది. అదే తాత్కాలిక సచివాలయం నిర్మితమవుతున్న తుళ్లూరు మండలంలోని వెలగపూడి సమీప ప్రాంతం. ఆంధ్రప్రదేశ్ 5 లో



- భారీ యంత్రాల వినియోగం
- నిరంతరాయంగా పనులు రిగ్గింగ్.. పనులు దాదాపు పూర్తి.
- 10000 క్యూబిక్ మీటర్లు రిగ్గింగ్ పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న ఇంజనీర్లు, వర్కర్లు



తాత్కాలిక సచివాలయ నిర్మాణ ప్రాంతం



నిర్మాణ పనుల్లో వినియోగిస్తున్న భారీ యంత్రాలు

## ఔషధ నియంత్రణాధికారికి అలసత్వపు మత్తు

**రాజధాని వార్తా ప్రతినిధి–ఏలూరు**



*ఏలూరు సర్కిల్ పరిధిలో 500 వరకు ఔషద దుకాణాలు ఉండగా..వీటి పర్యవేక్షణకు ఒక డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. ఈ సర్కిల్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచీ ఇప్పటివరకూ మందుల దుకాణాలను తనిఖీ చేసి వీరు నమోదు చేసిన కేసుల సంఖ్య కూడా ఈ కార్యాలయంలో అందుబాటులో లేవు. ఒక్క దుకాణం అనుమతిని కూడా సస్పెన్షన్ చేసిన దాఖలాలూ లేవు. ఈ గణాంకాలు చాలు..ఏలూరు సర్కిల్ పరిధిలోని మందుల దుకాణాలపై ఔషధం నియంత్రణ శాఖ ఏ స్థాయిలో ఉందో చెప్పడానికి.*

బీ ఫార్మసీ పూర్తి చేసిన వారి ధృవ పత్రాలను అద్దెకు తీసుకుని మందుల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు తెచ్చుకోవడం నిబంధనలకు విరుద్ధమైనా ఏలూరు సర్కిల్ పరిధిలో ఇది సర్వసాధారణంగా మారింది. వినియోగదారులకు ఔషధాలు అందజేసేందుకు కచ్చితంగా ఫార్మాసిస్టులను (ఆప్రాన్) ధరించి మందులు అమ్మాలి. ఏలూరు సర్కిల్ పరిధిలో చాలా వరకు ఔషద దుకాణాల యజమానులు ఫార్మాసిస్టులను నియమించుకోకుండా పదో తరగతి, ఇంటర్‌మీడియట్ తప్పిన వారిని కూడా పెట్టుకుని విక్రయాలు సాగిస్తున్నారు. వైద్యుడు రాసిన చీటీలోని ఔషధాలపై ఫార్మాసిస్టులకైతే అవగాహన ఉంటుంది. ఫార్మసీ చేయని వారినిని యమించుకోవడం పలు అనర్థాలకు దారితీస్తోంది. కొన్ని సందర్భాలలో వైద్యుడు రాసిన చీటీలోని ఔషధాల వివరాలు అర్థంకాక ఇతర మందులను వైద్యులకు ఇస్తున్నారు. వైద్యులు వాటిని చూసి తాము రాసిన మందులు ఒకటైతే ఇచ్చింది వేరే ఔషధాలను తిప్పి పంపిన సందర్భాలు ఉంటున్నాయి. ఇలాంటి అవకతవకలు జరిగినప్పుడు వెలుగులోనికి రాకుండా మందుల దుకాణాల యజమానులు జాగ్రత్త పడుతున్నారు. ఎవరికి ఫిర్యాదు చేయాలో 2 లో

## ఈవారం రాజధాని

- టీ 20 టోర్నీలో భాగంగా భారత్–పాకిస్థాన్ జట్ల మధ్య రసవత్తర పోరు
- రాజ్యసభ సభ్యునిగా ఆంటోని, ఆనంద్‌శర్మ
- ఈ నెల 20 నుంచి 24 వరకు అనంతవరం వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు.
- తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే విధంగా కృష్ణపుష్కరాలు : సీఎం
- ఎమ్మెల్యే రోజాను శాసన సభకు అనుమతించకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా వైయస్.ఆర్ సి.పి. ఆందోళన.
- కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడుకు స్కోచ్ సంస్థ జీవిత సాఫల్య పురస్కారం
- ఏప్రిల్‌లో ఫార్మర్స్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ ప్రారంభం : చంద్రబాబు
- 18,19,20 తేదీల్లో మంగళగిరిలోని హాయ్‌ల్యాండ్‌లో పొటోగ్రాఫర్స్, టెక్నాలజీ షో. పాల్గొననున్న తెలుగు రాష్ట్రాల ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్.
- ఉచిత ఇసుక విధానానికి గండి కొట్టే శక్తులపై పి.డి. చట్టాన్ని ప్రయోగాస్తాము. ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప.
- ఇక నుంచి రైలు టికెట్లపై జర్నలిస్టులు ఆన్‌లైన్ బుకింగ్‌లో రాయితీ పొందే సౌకర్యం.
- క్రోసిన్, డికోల్డ్ టోటల్, ఫ్లూ, ఓఫ్లాక్స్, విక్స్ 500, కోరెక్స్ లాంటి ఔషధాలపై కేంద్ర ప్రభుత్వం నిషేధం
- టీడీపీపై వీగిన అవిశ్వాస తీర్మానం
- రాయపూడిలో ఘనంగా శిలువ ధ్యానం
- దుర్గ గుడి ఆస్థాన జ్యోతిష్యుడిగా విశ్వనాథం
- రాయపూడి నుంచి మంగళగిరి వరకూ విస్తరిస్తున్న తారు రోడ్డు
- తాత్కాలిక అసెంబ్లీ నిర్మాణ పనులను సందర్శిస్తున్న యాత్రికులు

## సిఆర్‌డిఏ పరిధిలో మేగ్‌జైన్ ఏర్పాటు

**రాజధాని వార్తలు–తుళ్లూరు :** రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిఆర్‌డిఏ పరిధిలో రాజధాని నిర్మాణంలో ఏం జరుగుతుందో రైతులకు తెలియపరిచే విధంగా ఒక మేగ్‌జైన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చర్యలు తీసుకుంటున్నట్లు తుళ్లూరు మండలం తహశీల్దార్ సుధీర్‌బాబు రాజధాని వార్తా ప్రతినిధికి వివరించారు. ప్రభుత్వం విడుదల చేసే ఉత్తర్వులు రైతులకు తెలియపరచాలన్నదే తమ ఉద్దేశమని వివరించారు. ఈ ప్రతిపాదన త్వరలో కార్యరూపం దాల్చునుందని తహశీల్దార్ చెప్పారు. త్వరలో విధివిధానాలను ఒక వారం రోజులలో రైతుల ముందు ఉంచడం జరుగుతుందన్నారు. తుళ్లూరు మండల పరిధిలో ఇంకా సుమా రు 400 ఎకరాలు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. భూసమీకరణ 2 లో



అన్నే సుధీర్‌బాబు, తుళ్లూరు తహశీల్దార్

## జూన్ 16 నాటికి తాత్కాలిక రాజధాని నిర్మాణం తథ్యం

ఎంపి గల్లా జయదేవ్ సతీమణి పద్మావతి

**రాజధాని ప్రతినిధి–వెలగపూడి :** జూన్ 16 నాటికి తాత్కాలిక రాజధాని నిర్మాణం తథ్యమని గుంటూరు పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ సతీమణి పద్మావతి అన్నారు. శుక్రవారం ఉదయం వెలగపూడిలోని రాజధాని నిర్మాణ, 2 లో



సచివాలయ నిర్మాణపనుల వివరాలు తెలుసుకుంటున్న గల్లా పద్మావతి

**పత్రికా రచనలో ఆసక్తిగలగలవారికి ఆహ్వానం**

అనుభవము, ఆసక్తిగల విలేకరులు, డాక్టర్లు, ఇంజనీర్లు, విశ్రాంత పత్రికా రచయితలకు, యువతకు, విద్యార్థులకు అవకాశం. మరిన్ని వివరాల కోసం

సెల్ :9440662699


info@rajadhani-vartalu.com

## క్రీస్తు పునరుద్ధానమే ఈస్టర్ పండుగ

క్రైస్తవ జీవితంలోని మూడు మూలస్తంభాలు విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ, అపొస్తుడైన పౌలు చెప్పినట్లుగా ప్రేమ అన్నిటిలో చాలాగొప్పది. ప్రేమ అంటే పైకి కనపడేది. మనం నటించేది. అవసరాలను గడుపు కొనేది కాదు గాని, ప్రాణాన్ని కూడా లెక్కచేయనిది, త్యాగానికి వెనుకాడనది ప్రేమ. నశించిన దానిని వెదికి రక్షించుటకై క్రీస్తు ఈ లోకానికి వచ్చాడు. నీతిమంతుల కొరకు మాత్రమే క్రీస్తు రాలేదు కాని ప్రతి వాడిని రక్షించుటకు ఈ లోకానికి వచ్చాడు. పాపము లేకుండా పరిశుద్ధాత్మ వలన కన్యక అయిన మరిమ్మ గర్భాన జన్మించి చివరి వరకు పాపము లేకుండా జీవించి సిలువపై ప్రేతాడి, పరిశుద్ధ రక్తాన్ని చిందించాడు.

ఆ పరిశుద్ధ రక్తము ద్వారా మనకు పాపక్షమాపణ స్వస్థత, ఆశీర్వాదాలు కలుగుచున్నది. సాతాను క్రియలకు లయపరచువాడు క్రీస్తు,40 దినములు ఉపవాసముండిన. తర్వాత సహజముగా కలిగిన ఆకలిదప్పులను సాకుగా తీసుకొని సాతాను క్రీస్తును శోధించినా, క్రీస్తు భయపడలేదు సరికదా సాతానుకే సవాలు విసిరాడు.

మరణ మొందునంతగా శ్రమపడినా ఆయన మనకై దానిని సహించి మంచి



శుక్రవారము నాడు సిలువలో మరణించి తిరిగి మూడవ దినమున మరణమును జయించి క్రీస్తు పునరుద్ధానము చెందారు. సిలువపై ఆయన పలికిన ఏడు పలుకులు ఆయన మన ఎడల చూపిన ప్రేమ, తల్లిపట్ల బాధ్యత, క్షమాపణ,ఆయన మనకు ఇచ్చిన రక్షణ, తండ్రి యైన దేవుని పట్ల ఆయన భక్తి విధేయత చాటుచున్నాయి. మనం కూడా మనం కోసం బ్రతకకుండా ఇతరులకోసం, సమాజ శ్రేయస్సుకోసం బతకడం చాలా అవసరం...

3వ రోజున మరణమును జయించిన క్రీస్తు ఆదివారము వేకువ ఝామున సమాధి నుండి లేచి మగ్ద లేని మరిమ్మకు, తల్లి మరిమ్మకు కనబడి, ఆ తర్వాత అనేకమందికి తన్నుతాను కనపరచుకొన్నాడు. మరణమా! నీము ల్లెక్కడ? అని మరణమును ప్రశ్నిండు. ఇది క్రైస్తవ జీవితములో ఒక గొప్ప నిరీక్షణకు కారణమైనది.

మరణాము తర్వాత ఏమియూ లేదని చెప్పే అజ్ఞానులకు కూడా క్రీస్తు మరణామును జయించి ఒక రుజువు చూపారు. అంతేకాక విశ్వాజీవితము కలిగినన ప్రతి ఒక్కరు మరణమును జయించు క్రీస్తు రాజ్యములో పాలు కలిగి ఉంటారనే వాగ్ధానాన్ని ఇచ్చారు.

సిలువ ఒక పెద్ద శిక్ష, అవమానము అయనా క్రీస్తు సిలువకు గొప్ప విలువను ఆపాదించి అది ఒక పవిత్ర గుర్తుగా మార్చి వేశాడు. సిలువ ఒక గొప్ప నమ్మకం, విడుదల అనే భావాలను కలిగించాడు. ఇట్టి మహత్తర శక్తి కలిగిన, ప్రేమ కలిగిన ప్రేమారూపి యేసయ్య పునరుద్ధాన దినమున ప్రతి ఒక్కరికి మరీ ముఖ్యంగా రాజధాని వార్తా పాఠకులకు ఈస్టర్ శుభాభి నందనలు.



srimathi rachana ganji martaja-yaravu

9849563037






# రాజధాని వార్తలు

## విజ్ఞత వినియోగించాలి

ప్రపంచంలో అత్యున్నత పాలనా వ్యవస్థ ప్రజాస్వామ్యం. ప్రజలు తమకు ఇష్టమైన నాయకులను ఎన్నుకొని శాసనసభకు పంపుతారు. వారు నియోజకవర్గాల వారీగా, లేదా అత్యధిక ప్రజల మనోభావాలను గుర్తించి వాటిని సభలో చర్చకు చేపడతారు. అలాంటి సమయాల్లో సభ్యులు కాస్త తొందరపాటుకు లోనై అసంబద్ధ వాఖ్యలు చేసినప్పటికీ స్పీకర్ విజ్ఞతతో వ్యవహరించి అధికార, ప్రతిపక్ష సభ్యులకు ఒకే మాదిరి సమయాన్ని కేటాయించి, ఆయా అంశాలపై చర్చ జరిగేట్టు చూడాలి. సభకు అధినాయకుడిగా అందరికీ ఒకే గౌరవమర్యాదలు ఇవ్వాలి. గతంలో ఈ విధంగానే చర్చలు జరిగేవి. అయితే ప్రస్తుతం ప్రజాస్వామ్యంలో కూడా రాజరికపు పోకడలు చోటుచేసుకుంటున్నాయి. గౌరవ సభ్యుల గొంతు నులిమి సభను శాస్త్రీయంగా జరపకుండా పక్కదారులు పట్టిస్తున్నారు. అధికార సభ్యులు, మంత్రులు నోటికి వచ్చినట్లు మాట్లాడటం చేస్తున్నారు. దీనిని స్పీకరు తప్పకుండా నియంత్రించాలి. ప్రతిపక్ష సభ్యులపై అన్‌పార్లమెంటరీ భాష వినియోగించడం కూడా సభా కార్యక్రమాల్లో చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే...

నగరి ఎమ్మెల్యే రోజా విజయవాడలో జరిగిన కాల్ మనీ కేసులో ముఖ్యమంత్రిని కాల్ ముఖ్యమంత్రి, ఇంకా విభిన్నంగా ఆమె సభలో ముఖ్యమంత్రిని నిందించారని ఆమెపై ఏకంగా ఏడాది పాటు వేటు వేయడం దేశాన్ని ఆశ్చర్యపరచింది. ఒకవేళ ఆమె అసంబద్ధంగా మాట్లాడి ఉంటే సభాపతి ఆమెను మందలించవచ్చు. లేదంటే ఒక సెషన్ సభవరకు ఆమెన బహిష్కరించవచ్చు. శాసన సభ నిబంధన 340(2) కింద తీర్మానం ప్రతిపాదించి, ఏకంగా ఏడాది పాటు సభలనుంచి బహిష్కరించడం, శాసనసభ సభ్యుల జీతభత్యాలు, అమెకు ఉండవని అసెంబ్లీ ప్రాంగణానికి రానిచ్చేది లేదని సభాపతి నిర్ణయించడం రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకం... దానిని కోర్టు తప్పుపట్టింది. ఈ విషయాన్ని ఇప్పుడు ఎథిక్స్ కమిటీ పరిశీలిస్తోంది. 2015 డిసెంబరు 18న ఈ ఘటన చోటు చేసుకుంది. గతంలో ఒక సభ్యుడిని సస్పెండ్ చేయవలసి వచ్చినప్పుడు నిబందన 340(2) ను సస్పెండ్ చేసి ఆపైనే స్పీకర్ విస్తృత అధికారాలను వినియోగించాలన్న సూచనను కూడా సభ పట్టించుకోలేదు. ఈ నిబంధన కింద కేవలం ఒక సెషన్‌లో మాత్రమే శాసన సభ్యులను సస్పెండు చేసే అవకాశం ఉంది. సభ, స్పీకర్ రెండూ నిబంధనలకు అతీతులు కారనే విషయాన్ని మధ్యంతర తీర్పు ద్వారా న్యాయస్థానం స్పష్టం చేసింది. హక్కులకు భంగం కలిగినప్పుడు న్యాయం చేసేందుకు న్యాయస్థానాలు ఉన్నాయన్న ప్రజల నమ్మకాన్ని ఇటువంటి ఉత్తర్వులు ఎంతైనా దోహదం చేస్తాయి. ఈ ఉత్తర్వులతో రోజా శాసన సభకు నిరభ్యంతరంగా హాజరు కావచ్చు.

నిబంధనలకు విరుద్ధంగా సభ్యులను సస్పెండ్ చేసే అధికారం శాసనసభకు ఉందా? లేదా లాంటి అంశాలన్నీ తదుపరి విచారణలో తేలనున్నాయి. తప్పు చేసిన సభ్యులపై చర్య తీసుకునే విషయంలో స్పీకర్‌కున్న అధికారానికి విరుద్ధం కాదు. తీర్మానం చట్టబద్ధత గురించి మాత్రమే ప్రాథమిక అభిప్రాయం వ్యక్తం చేస్తున్నా పెండింగ్‌లో ఉన్న సభా హక్కుల ప్రొసీడింగ్స్ విషయంలో తదుపరి చర్యలు తీసుకునేందుకు ఈ ఉత్తర్వులు అడ్డంకా కాబోవు.

అయితే అధికార పక్షం గత శాసనసభ సమావేశాల్లో ప్రత్యేకహోదాపై చర్చను అడ్డుకుంటానికి రోజాను ఏడాదిపాటు సస్పెన్షన్‌కు గురిచేసిందని, ప్రస్తుతం రాజధాని భూదందాలపై చర్చ జరగకుండా ఉండటానికే రోజాను సభలోకి రానివ్వకుండా అడ్డుకుంటుందని రాజకీయ మేధావులు చెపుతున్నారు. అయితే ఈ విషయం గమనించని ప్రతిపక్షం అవసరమైన చర్చను చేపట్టడంలో ఘోరంగా విఫలమైంది. ప్రజావిషయాలపై చర్చ చేపట్టాల్సిన బాధ్యత స్పీకర్ దే కాబట్టి విజ్ఞతతో సభాపతి నిర్ణయం తీసుకోవాల్సిన అగత్యం ఉందని ఈ ఘటన నిరూపిస్తోంది.

అందువల్లనే, రాజ్ భవన్‌లోనే అధికార పూర్వకంగా చేయాలని ఆయన భావించారట! అయితే, ఎల్లుండి సన్మానం అనగా ఆ రోజు రాత్రి నాకు ఆకస్మికంగా అస్వస్థత కలిగింది. రాత్రికి రాత్రి నా కుమారుడు జవహర్‌లాల్,, కోడలు లక్ష్మిశ్రీ విజయవాడలోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్చారు. ఏదో తీవ్ర రుగ్మత అనుకున్నాము కాని, అన్ని పరీక్షలు చేస్తే రక్తపోటు హెచ్చుగా వున్నట్టు తేలింది. అందు వల్ల ప్రమాదం లేకపోయినా, హైదరాబాద్ వెళ్లడం, ఆ మరునాడు రెండు సన్మాన సభలలో పాల్గొనడం–ఇదంతా "రిస్క్" తీసుకోవడం కాగలదని డాక్టర్లు అభిప్రాయపడ్డారు. డాక్టర్ల అభిప్రాయంవల్ల నా కుమారుడు ఆందోళనపడ్డాడు. అక్కడ ఏదైనా జరిగితే, తమ బాధ్యత లేనట్టుగా డాక్టర్లు చెప్పారట! దానితో హైదరాబాద్ వెళ్లరాదని నిర్ణయించుకుని, ఆ విషయం రాజ్ భవన్‌కు తెలియజేశాము. గవర్నర్ కార్యదర్శి ఈవిషయం ఆయనకు తెలియజెప్పి, సన్మాన కార్యక్రమాన్ని వాయిదా వేద్దామని సూచించారట. "ఇది శ్రీ తుర్లపాటికి వ్యకిగతంగా చేసే సన్మానం కాదు. సుదీర్ఘమైన ఆయన జర్నలిస్టు చరిత్రకు, ఆయన కృషికి చేసే సన్మానం. అందువల్ల, సన్మాన కార్యక్రమం జరగవలసిందే. ఆయనను గురించి నేను చెప్పదలచుకున్నది చెబుతాను' అని గవర్నర్ శ్రీతివారి యధావిధిగా సన్మానం జరిపించారు. పాత్రికేయులు,తదితరులు హాజరయ్యారు. గవర్నర్ తివారి ప్రసంగిస్తూ"శ్రీ తుర్లపాటి ఉన్నత వ్యక్తిత్వం, దేశభక్తి, జాతీయ దృక్పథం గల ఉత్తమ జర్నలిస్టుగా ప్రఖ్యాతి గడించారు. అతి చిన్నవయస్సులో 14ఏళ్ల ప్రాయంలోనే జర్నలిస్టు జీవితాన్ని ప్రారంభించి, ఆంధ్రప్రదేశ్ ప్రథమ ముఖ్యమంత్రి " ఆంధ్ర కేసరి" టంగుటూరి ప్రకాశం వద్ద కార్యదర్శిగా పనిచేయడంతోపాటు ఆయన వద్ద ఎన్నో విషయాలు, మెలకువలు తెలుసుకుని, ఆయన లక్షణాలను పుణికి పుచ్చుకుని ముందుకు సాగారు. తరువాత అనేక పత్రికలలో పనిచేసి ఎడిటర్ స్థాయికి ఎదిగి, ఉత్తమ జర్నలిస్టుగా "సభా కేసరి"గా అనేక అవార్డులు, ప్రశంసలు పొందారు. అంతేకాక "పద్మశ్రీ" అవార్డు అందుకున్న తొలి తెలుగు జర్నలిస్టుగా ప్రసిద్ధి చెందా" రని గవర్నర్ వక్కాణించారు."శ్రీ తుర్లపాటి భారత దేశానికి గర్వకారకుడైన జర్నలిస్టు"అని గవర్నర్ అభినందించారు. నీలం దయానందరాజు వందన సమర్పణ చేశారు. ఈ సన్మానసభ జరిపించడంలో దయానందరాజు పడిన శ్రమను నేను ఎన్నటికీ మరచిపోలేదు.

***కొడుకు-కోడలు:***

ఇక్కడ నా కుమారుడు జవహర్ లాల్, కోడలు లక్ష్మిశ్రీలను గురించి ప్రస్తావించ వలసి ఉంది. జవహర్ కొందరు కుమారుల వలె కాదు. పెద్దల పట్ల గౌరవం, చిన్నవారి పై ప్రేమ అతడిని బంధుమిత్రులందరికీ ప్రేమ పాత్రుని చేశాయి. ముఖ్యంగా తల్లిదండ్రులపై అతడికి ఎనలేని భక్తి గౌరవాలు. తన 16క యేటనే మాతృమూర్తి కృష్ణకుమారిని కోల్పోయినందున, ఒంటరిగా మిగిలిన నన్ను కంటికి రెప్పవలె చూసుకుంటూ వచ్చాడు. కుమారుడు తండ్రిని భక్తి గౌరవాలతో చూడ్డం కంటే అతడి భార్య మామగారిని అతడి కంటె భక్తి ప్రపత్తులతో చూడడం విశేషం. లక్ష్మిశ్రీ క్రమశిక్షణలోను, కుటుంబ నిర్వహణలోను పెట్టింది పేరు. ముఖ్యంగా నేను తీవ్రమైన రుగ్మతతో మూడునెలలపాటు హైదరాబాద్ ఆసుపత్రిలో చిక్సిత పొందుతున్నప్పుడు ఆమె అహోరాత్రులు నన్ను కనిపెట్టుకుని ఉండి, సేవచేయడం నన్ను పరామర్శించడానికి వచ్చిన ప్రముఖ నాయకులెందరి నుంచో ప్రశంసలు పొందింది. ఆదర్శప్రాయురాలైన కోడలని పేరు గాంచింది. భార్యా వియోగంలో ఉన్న నన్ను కుమారుడు, కోడలు, మనుమడు కృష్ణకుమార్, మనుమరాలు కృష్ణ సుప్రియ ఆప్యాయంగా చూడ్డం వల్లేనే నేను కడచిన మూడు దశాబ్దాలుగా నా జీవితాన్ని యధావిధిగా కొనసాగిస్తూ వచ్చానని చెప్పక తప్పదు.

***"గాంధీజీకి నేను అయిదు రూపాయిలు బాకీ"***

అది 1946వ సంవత్సరం.. మహాత్మాగాంధీ మద్రాసులో జరుగుతున్న దక్షిణ భారత హిందీ ప్రచార సభ రజతోత్సవాలకు రైలులో వెళుతూ మార్గంమధ్యలో విజయవాడలో కొంచెం సేపు ఆగారు. అంతకు పూర్వం గాంధీజీ విజయవాడ నాలుగుసార్లు వచ్చినా, ఆయనను సందర్శించడానికి నాకు అవకాశమే లేదు. అప్పటికి నేను జన్మించలేదు. నేను ఉంటున్న గన్నవరంలోని కొందరు పెద్దలు గాంధీజీ సందర్శనార్థం విజయవాడ వెడుతుంటే, వారితో పాటు నేను కూడా వెళ్లాను. మహాత్ముడు ప్రయాణిస్తున్న రైలు విజయవాడలో కొద్దిసేపే ఆగింది. ఆ రైలును చూడగానే జనసందోహం "మహాత్మా గాంధీకి జై" అంటూ దిక్కులు పిక్కటిల్లేట్టు నినాదాలు చేశారు. ఆ నినాదాలకు గాంధీజీ బోసినోటితో చిరునవ్వులు కురిపిస్తూ రైలు దిగి అక్కడ ఉన్న ఆసనంలో కూర్చున్నారు. చాలా మంది ఆయన ఆటోగ్రాఫ్‌ల కోసం నిలదొక్కుకోసాగారు. ఆ తొక్కిసలాటను చూచి, గాంధీజీ "తప్పు!" అన్నట్టుగా ముక్కుపై వేలు వేసుకున్నారు. ఎక్కడివారక్కడ గప్ చుప్! అక్కడ ప్రశాంత నిశ్శబ్ద గంభీర వాతావరణం! సోమవారం గాంధీజీకి మౌనవ్రతం. అందువల్లనే కాబోలు, ఆయన ఆ రోజు మాట్లాడలేదు. కానీ, ఆటోగ్రాఫ్‌లు కోరిన వారి నుంచి అయిదేసి రూపాయలు తీసుకుని గాంధీజీ సంతకాలు చేస్తున్నారు. అందరినీ తోసుకుని, నేను కూడా ముందుకు వెళ్లి జాతి పితకు నమస్కరించి, ఆటోగ్రాఫ్ కోరగా, ఆయన అయిదు రూపాయలు ఏవీ అన్నట్టు, నావంక ప్రశ్నార్థకంగా చూశారు. అయిదు రూపాయలా? అవి అప్పటిలో నావంటి వారికి లభించడం గగనం !నేను అయిదురూపాయలు లేవని దీనవదనంతో, ఆత్రంగా ఆయనకు నమస్కరించాను.ఆయన చిరునవ్వుతో నాకు ఆటోగ్రాఫ్ యిచ్చారు! ఎంత మహద్భాగ్యం!కాగా, గాంధీజీకి నా అయిదు రూపాయల బాకీ తీర్చడానికి 2012 జనవరి 22న నాకు అవకాశం అభించింది! ఆ రోజున నేను తెనాలిలోని గాంధి శాంతి సేవాశ్రమాన్ని అనుకోకుండా సందర్శించాను. అక్కడ పెద్ద గాంధీ విగ్రహం వున్నది.ఆ విగ్రహాన్ని చూడగానే నామదిలో ఏదో మెరుపు మెరిసింది! మహాత్మునికి నా బాకీ తీర్చడానికి ఇదే అవకాశం!

# తుర్లపాటీయం



చాంద్రమానేన శ్రీ మన్మధనామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి, cell : 9032450197

2016 మార్చి 20 నుంచి 26 మార్చి వరకు

అన్ని రాశులవారు వయస్సు బట్టి చూసుకోవాలి

1. 7,5,13 సం.. వయస్సువారికి నిదానం స్వార్థం భవిషత్ మీద తల్లి తండ్రులు అంచనాలు వేసి చెప్పుట మెడిటేషన్ పిల్లలకు అలవాటు చేయుట. బాలికలకు మాత్రం బ్రహ్మజ్ఞానంతో ముందుకు వెళ్ళుట. మొండితనం పట్టుదలతో అంతర్గత: ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుట విద్యలలో చిత్ర విచిత్ర వాన్యాసాలు చేయుట మహారాణి యోగం.
2. 14 నుండి 20 సం...వయస్సు వారు ధనలాభముల గురించి అలోచనలు చేయుట తల్లి తండ్రులు కుటుంబ బాధ్యతలు. సోదరసోదరీమణులు గురించి అలోచనలు అంతర్గిత: అందోళన, టెంక్షన్స్ లోపల లోపల యుద్ధం స్త్రీల వల్ల కొంత ఉపవాసం కొంతమందికి అనుకోకుండా వివాహం శుభకార్యములు జరుగుట స్త్రీల వల్ల లాభములు.
3. 21నుండి 26 సం.. వయసువారికి శత్రు, ఋణ, రోగ భయం లేకుండుట ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నాలు కొనసాగుట, అధికారుల ప్రోత్సాహం, అనుకూలత శ్రమించి కష్టపడే ఉద్యోగాలకు సానుకూలత. అవకాశాలు దొరుకుట స్త్రీలకు మొదట స్థానంలో యోగం అధికారుల అనుగ్రహం పొందుట పురుషులకు స్త్రీ అధికారుల వల్ల లాభము పొందుట.
4. 27 నుండి 32 సం.. వయస్సు వారికి శత్రు, ఋణ, రోగభయములు లేకుండట విద్య వల్ల లాభములు వివాహాదిశుభకార్యములు కొనసాగుట తల్లి స్త్రీల వల్ల లాభములు అన్యోన్య దాంపత్యం సుఖము స్త్రీలకు సతానం యోగం తద్వార అంతా నిదానంగా శుభములు పొందుట. భర్త వల్ల లాభములు మహారాణియోగం అందరివల్ల అన్ని సర్వ సౌఖ్యాలు పొందుతారు.
5. 33 నుండి 39 సం.. వయస్సు వారికి పురుషులకు అందరివల్ల అన్ని విధానాలలో అంతయు సర్వ సుఖ ప్రాప్తి అత్తమామలు, భార్య, బావమరిది స్త్రీల వల్ల లాభములు నిదానంగా అందరు అకూలించెదరు. స్త్రీలు, పురుషులు మహారాణి రాజయోగం అనుభవింతురు, ప్రభుత్వము ఉద్యోగాలు అనూకూలించెదరు. వృత్తి యందు అంతర్గిత: చిత్ర విచిత్ర అనుభవాలు చూచెదరు, స్త్రీలకు అధిక మానసిక టెంన్షన్ ఉండవచ్చు.
6. 40 నుండి 45 సం. వయస్సు వారికి అవమానాలు అపనిందలు అరోగ్య సమస్యలు,పొత్తికడుపు, ఉదరసంబంధమైన అనారోగ్య హెడ్ పవర్ వీక్, బతుకు జీవన పోరాటం మహారాణిలే అంతర్గిత: మానసిక టెంక్షన్స్ సంతాన వల్ల చికాకులు కుటుంబవ్యవస్థలో అందరకు టెంక్షన్స్ ఆత్మశృతితో జీవనగమనం.
7. 46 ను 52 సం.. వయస్సు వారికి సంతానం నిదానంగా ప్రయత్నించగా ప్రభుత్వ ఉద్యోగం అనుకూలతలు లేబర్ స్రీలకు మంచి అవకాశాలు ప్రోత్సాహం సర్వవిధాలుగా అందరికి అనుకూలతలు ప్రాప్తించు అంత సుఖసీవనం అనుభవించుట వాహనా సౌఖ్యాలు స్త్రీ సంతానంకు అదృష్టం పురుష సంతానం స్త్రీల వల్ల అదృష్టంకలుగుట.
8. 53 నుండి 58 సం... వయస్సు వారికి అనేక మానసిక టెంక్షన్ కుటుంబములో ఉండుట వల్ల తల్లి, తండ్రులకు లేదా కళ్ళు, హార్ట్, ఉదర సంబంధ అనారోగ్యం లే శరీరం అంతయు అనారోగ్యం కన్పించవచ్చు, పరిస్థితులు అంచనా వేయలేని స్థితి పురుషులకు అంతర్గిత: సమ్ బెటర్ స్త్రీలకు భార్యకు అందోళన టెంక్షన్స్ ఉండవచ్చు, దైవ క్రియల వల్ల అంతా సుఖవంతం అవుతుంది.
9. 59 నుండి 65 సం.. వయస్సువారికి స్త్రీల వల్ల కొంత మందికి చికాకులు సోదరీమణులు మాట ధైర్యం చెలామణి సన్నగిల్లుట అధిక కథనం లేదా దైవభక్తి క్రియల వల్ల పెద్దలు తాత తండ్రి గురువులు ఆశీర్వచనముల వల్ల అంతయు శోభము కలుగును సంతానంకు వివాహాది శుభకార్యములు అనూకూలించుట హెడ్ ఫవర్ తో అంతర్గిత: ఆత్మసంతృప్తి.
10. 66 నుండి 72 సం... వయస్సు వారికి సంతానం విషయం, బందు, మిత్ర, సోదర,సోదరీమణులు ఇలా అందరి గురించి అందోళన, అతురత టెంక్షెన్స్ అలా జీవన పోరాటంలో అలసిపోవుల విమిలేనిదాని కోసం అధిక టెంక్షెన్స్ తద్వారా అంతర్గిత: హెడ్ ఫవర్ వీక్ శారీరక మానసిక బలహీనత ఆత్మస్థైర్యంతో నిలబడుట.

## సిఆర్‌డిఎ పరిధిలో మేగ్జైన్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి)

*కిందకు రాలేదు కాబట్టి భూసేకరణ కింద తీసుకోవడానికి ఏర్పాటు చేయడవ జరుగుతోందన్నారు. తుళ్లూరు మండలం పరిధిలో భూ సమీకరణ క్రింద ఇప్పటి వరకు 23వేల ఎకరాలు రావడంజరిగిందన్నారు. దీంతో 98 శాతం కౌలు చెక్కులు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన రెండు శాతంలో సర్వే సంబంధమైన భూవివాదాలు, కుటుంబ పరమైన వివాదాలు, న్యాయస్థాన వివాదాల కారణంగా చెక్కుల పంపిణీలో జాప్యం జరుగుతోందన్నారు.*

## తాత్కాలిక రాజధాని నిర్మాణం తథ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దండ్రాయనిపాలెంలో శంఖుస్థాపన చేసిన ప్రాంతాన్ని, అమరావతి నమూనాను ఆమె పరిశీలించారు. ఇంత భారీ ఎత్తున జరుగుతున్న రాజధాని నిర్మాణంపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితులలో కాంట్రాక్టర్‌లు పూర్తి చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. వెలగపూడి గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను, పనివారికి ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎట్టి పరిస్థితులలోనూ జూన్ 16కు తాత్కాలిక రాజధాని నిర్మాణం పూర్తికావడంతో ఇక్కడి నుంచే పరిపాలన జరుగుతుందన్నారు. అమరావతి నగరం పూర్తి నిర్మాణం తరువాత దాని అందం ఊహకు అందదన్నారు..అదే విధంగా రాజధాని గ్రామాల్లో అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీలు పెంపకం కార్యక్రమం జరుగుతోందని, రాజధాని ప్రాంతంలో రైతులందరికి సిఆర్‌డిఎ పరిధిలో ఏఏ కార్యక్రమాలు జరుగుతున్నాయో రైతులకు తెలియపరచాల్సిన అవసరం ఉందన్నారు.

## పులి పిల్లల పుట్టినరోజు వేడుకలు

**రాజధాని ప్రతినిధి – విశాఖపట్టణం :** సాధారణంగా మనుషులకు పుట్టినరోజు నిర్వహిస్తుంటారు. మరికొందరైతే ఇంకో అడుగు ముందుకేసి పెంపుడు జంతువుల పుట్టిన రోజును జరుపుతుంటారు. కానీ విశాఖపట్నం జూ చరిత్రలో అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. విశాఖలోని ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాలలో జన్మించిన మూడు పులుల పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయ్, సోని, బేతని అనే పులులకు జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ వేడుకకు సి.యమ్.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి పిల్లలకు పంచి పెట్టారు. వీరి పుట్టినరోజు సందర్భముగా పిల్లలు పులులుగా మాస్క్ ధరించి సందడి చేశారు.

## 2019 నాటికి చౌకధరల దుకాణాల కంప్యూటరీకరణ

**ఢిల్లీ :** ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను తెచ్చేందుకు ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ స్కేల్ (ఈపీఓఎస్) పరికరాలను ఏర్పాటు చేస్తున్నామని ఆహారశాఖ మంత్రి రామ్‌విలాస్ పాసవాన్ రాజ్యసభలో తెలిపారు. 2019 మార్చి నాటికి దేశంలోని అన్ని చౌక ధరల దుకాణాల్లో వీటిని ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో మొత్తం 5.35 లక్షల దుకాణాలుండగా ఇప్పటి వరకు 91 వేల పరికరాలను ఏర్పాటు చేయడం పూర్తయ్యిందని మంత్రి వెల్లడించారు.

## దేశభక్తి అంటే సమాజసేవే : అమిర్‌ఖాన్

**రాజధాని ప్రతినిధి :** దేశభక్తి అంటే సమాజ సేవ చేయడమేనని బాలీవుడ్ సూపార్‌స్టార్ ఆమిర్ ఖాన్ అన్నారు. సోమవారం 51వ ఏట అడుగుపెట్టిన ఆయన తన పుట్టిన రోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు. 'దేశమంటే ప్రేమ మస్సులో వుండాలి. దేశభక్తి అంటే నా దృష్టిలో సమాజ సేవ చేయడం' ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు తోడ్పడటమే' అని అన్నారు. దేశంలో పెరుగుతున్న అసహనంపై అమిర్ చేసిన వ్యాఖాలపై విమర్శలు రావడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ తనపై వ్యతిరేకత ఉన్నవాళ్లు తానేం మాట్లాడినా తప్పుబడతారన్నారు. 27 ఏళ్లుగా అభిమానులతో తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. తానెలాంటి వాడినో వారందరికీ తెలుసన్నారు. హోలీ పండుగను తక్కువ నీటిని వినియోగించి జరుపుకోవాలని, నీరు లేకుండా జరుపుకుంటే ఇంకా మంచిదని ఆయన అభిమానులకు సూచించారు. దేశాభివృద్ధికి తన వంతు తోడ్పాటు అందిస్తున్నానని అన్నారు. సమాజానికి చేయగలిగినంత చేస్తున్న తనకు రాజకీయాల్లో ప్రవేశించాల్సిన అవసరం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తన తల్లి కోసం వారణాసిలోని ఆమె చిన్ననాటి ఇంటిని కొననున్నట్లు తెలిపారు. అదే తనకు గొప్ప ఆనందాన్ని ఇస్తుందన్నారు.

## స్థలాల కేటాయింపుల్లో మరింత జాప్యం

**రాజధాని ప్రతినిధి :** రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం భూసమీకరణను 2015 జనవరి 2న ప్రారంభించింది. ఇప్పటికి ఈ ప్రక్రియ మొదలై సంవత్సరం దాటింది. ప్రభుత్వం చెప్పిన ప్రకారం రైతులకు ఇప్పటికే స్థలాలకేటాయింపు జరగాలి, కాని ప్రణాళికల రూపకల్పనలో జరిగిన జాప్యం మార్పులు, చేర్పులలతో స్థలాల కేటాయింపు అలస్యమైంది. ఎట్టి పరిస్థితుల్లో మార్చి నెలాఖరుకు రైతులకు స్థలాల కేటాయింపు జరుగుతుందని మంత్రి నారాయణ తెలిపారు. కాని భూసమీకరణ ముసాయిదా ప్రకటన విడుదల చేసి అభ్యంతరాలకు నెలరోజుల గడువు ఇచ్చి తుది ప్రణాళిక కూడా విడుదల చేసిన తరువాతే రైతులకు స్థలాల కెటాయింపు ప్రక్రియ మొదలుపెట్టాలి. రైతులు తమకు వచ్చే వాటాకు ఏ కేటగిరీ స్థలాలు ఎన్నికోరుకుంటున్నారూ...ఇద్దరు ముగ్గురు రైతులు కలసి ఒకే స్థలం తీసుకోవాలనుకుంటున్నారా? వంటి అంశాలు కూడా నిర్ధారించుకోవాల్సి ఉంది. దీనిపై రైతుల అభిప్రాయాలు స్వీకరిస్తామని సీఆర్‌డీఏ ఇప్పటికే ప్రకటించింది. ఈ ప్రక్రియ అంతా పూర్తయి రైతులకు స్థలాలు కేటాయించేసరికి మరింత జాప్యం జరిగే అవకాశం ఉంది. రాజధాని అమరావతి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ముసాయిదా ప్రణాళికను ప్రకటించేందుకు సీఆర్‌డీఏ విస్తృత కసరత్తు చేస్తోంది. ప్రణాళిక ఫిబ్రవరి 2 నుంచి మార్చి 7 వరకు గ్రామాల వారీగా భూసేకరణ ముసాయిదా ప్రణాళికలను ప్రకటిస్తామని పినారాయణ చెప్పినా, ఈ ప్రక్రియ ఇంతవరకు మొదలు కాలేదు. రైతులకు ఇచ్చే స్థలాలు, లే అవుట్ల వివరాలన్నీ భూసమీకరణం ముసాయిదా ప్రణాళికలో ఉంటాయి. వాస్తవానికి మార్చి నెలాఖరు నుంచే రైతులకు లాటరీ పద్ధతిలో స్థలాలు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. అయితే ఈ ప్రక్రియ కూడా ఆలస్యం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

ఔషధ నియంత్రణాధికారికి

## అలసత్వపు మత్తు

(మొదటి పేజీ తరువాయి)

తెలియక వినియోగదారులు కాసేపు దుకాణదారులతో గొడవపడి వెళ్లిపోతున్నారు.

***నిర్దిష్ట ప్రమాణాలు లేని షాపులే అధికం***

ఔషద దుకాణం కచ్చితంగా 10–12 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉండాలి. ఈ కొలతలు ఉన్నాయా .. అన్నది ఔషద నియంత్రణ అధికారి పరిశీలించాలి. తొలుత ఈ పరిమాణంలో ఉన్న గదులను చూపించి అనుమతులు తీసుకుంటున్నారు. ఆ తరువాత ఇరుకు గదుల్లో దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఎక్కువభాగం దుకాణాలు 10–12 పరిమాణం కంటే తక్కువ ఉన్నా సంబంధిత అధికారి చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. దుకాణంలో ఉండే ఫార్మాసిస్టు స్థానికుడై ఉండాలి. ఆయన పేరు, అర్హత పత్రం నకలు కాఫీ, ఇతర వివరాలు వినియోగదారులకు కనిపించేలా ఉంచాలి. 90 శాతం దుకాణాల్లో ఈ నిబంధన అమలు కావడం లేదు. దుమ్ము, ధూళి ఔషధ దుకాణాల్లోకి ప్రవేశించకుండా అద్దాలు ఏర్పాటు చేయాలి. పేరున్న దుకాణాలు కొన్ని మినహా ఇతరులు ఎవరూ ఈ నిబంధన పాటించడం లేదు. సర్కిల్ పరిధిలోని ఔషధ నియంత్రణ అధికారి తరచూ దుకాణాలను తనిఖీచేసి నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉన్నా..చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. మందుల కొనుగోలుసందర్భంగా దుకాణ యజమాని నుంచి ఇబ్బందులు తలెత్తితే.. ఫిర్యాదుచేయాల్సిన ఔషధ నియంత్రణ అధికారుల పేర్లు, వారి హెూదా, ఫోన్ నెంబర్లు ఉన్న బోర్డును దుకాణంలో వినియోగదారులకు కనిపించేలా ఏర్పాటు చేయాలి. ఈ నిబంధన జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదు.

***బిల్లు అడిగితే..***

వినియోగదారులు కొనుగోలు చేసే మందులకు సంబంధించి దుకాణ యజమానులు విధిగా బిల్లులు ఇవ్వాలి. ఔషధం పేరు, బ్యాచ్‌నంబరు, తయారు చేసిన తారీఖు, గడువుముగిసే తేదీ, గరిష్ట చిల్లరధర అందులో స్పష్టంగా ఉండాలి. బిల్లులిస్తే నాణ్యమైన మందులే విక్రయించేందుకు వీలుంటుంది. ఎంఆర్పీకంటే ఎక్కువకు విక్రయించినా, మందుల నాణ్యతపై అనుమానం వచ్చినా బిల్లు అందుబాటులో ఉంటే అధికారులకు ఫిర్యాదు చేసి,వాటిని పరీక్ష చేయిం చేందుకు అస్కారం ఉంటుంది. చాలా చోట్ల దుకాణ యజమానులు బిల్లులు ఇవ్వకుండానే విక్రయాలు సాగిస్తున్నారు. వినియోగదారులు గట్టిగా అడిగితే గానీ బిల్లులిచ్చే పరిస్దితి లేదు. వాస్తవానికి వినియోగదారులు బిల్లులు అడిగి తీసుకోవాలని దుకాణంలో బోర్డు ఏర్పాటు చేయాలి. ఈ నిబంధనను అడ్డగోలుగా ఉల్లంగిస్తున్నా సర్కిల్ పరిధిలోని ఔషధ నియంత్రణ అధికారిణి ఏమాత్రం పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు అధికంగా వినిపిస్తున్నాయి.



# చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు

## మంత్రి పత్తిపాటి పుల్లారావు

**రాజధాని, ప్రతినిధి -గుంటూరు :** పోషక విలువలు అధికంగా ఉండే చిరుధాన్యాలను వినియోగించడానికి ప్రజలు ముందుకు రావాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హోమ్ సైన్స్ కళాశాల స్థానిక మహిమా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శనా ఉత్సవాలను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిరు ధాన్యాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రజలకు అవగాహన కలిగించడానికి ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఈనాడు మనం తీసుకుంటున్న ఆహారంలో పోషక విలువలు తక్కువగా ఉండటం, క్రిమి సంహారక మందులు ఎక్కువగా ఉపయోగించడం వల్ల చిన్న వయస్సులోనే రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులు వస్తున్నాయన్నారు. గతంలో మన పెద్దలు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకున్నందున ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా గడిపారన్నారు. మనం కూడా పరిస్థితులకు అనుగుణంగా ఆహారపు అలవాట్లు మార్చుకోవలసి ఉందని అన్నారు. చిరుధాన్యాలు ఖనిజ లవణాలు, విటమిన్స్, పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయని, నిదానంగా జీర్ణమవుతుందని, వాటిని ఎక్కువసార్లు తీసుకోవాలని చెప్పారు. తద్వారా బరువు కూడా పెరగమని, చిరుధాన్యాలపై ప్రజల్లో కూడా ఆసక్తి పెరుగుతోందని, పెద్ద నగరాల్లో ఐదు నక్షత్రాల హోటళ్ళలో కూడా జొన్నరొట్టెలు, రాగి ముద్దలు మెనూలో పెడుతున్నారని అన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను గుర్తించి ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తోందని, ఈ సంవత్సరంలో రాష్ట్రంలో 3.5 లక్షల హెక్టార్లలో చిరుధాన్యాలు సాగు చేశామని చెప్పారు. ప్రతి సంవత్సరం 10 శాతం అదనంగా సాగు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. క్రిమి సంహారక మందులు వినియోగించకుండా చిరుధాన్యాల సాగును ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 130 క్లస్టర్లు ఏర్పాటు చేసిందని, వీటి నుండి వచ్చే ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 1.25 లక్షల మంది రైతులు దీని వలన ప్రయోజనం పొందుతారన్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి మాటాడుతూ తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో పండే చిరుధాన్యాలు సాగుచేయడానికి రైతులు ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం కూడా రైతులకు వడ్డీలేని రుణాలు అందించి చిరుధాన్యాలు సాగును ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు ఏ.ఎస్. రామకృష్ణ, వినుకొండ శాసనసభ్యులు జి.వి. ఆంజనేయులు, నామినెటెడ్ శాసనసభ్యులు ఫిలిప్స్, ఎన్.జి. రంగా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ సత్యనారాయణ, హోమ్ సైన్స్ కళాశాల డీన్ నీరజ, అసోసియేట్ డీన్ లక్ష్మీ, ఉమాదేవి, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.


పత్తిపాటి పుల్లారావు

# అమరావతికి అటవీ భూమి : జవదేకర్



**రాజధాని ప్రతినిధి -గుంటూరు :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కింద మరో ఇరవై వేల ఎకరాల భూమి చేరుతోంది. ఎపి ప్రభుత్వం కోరినట్లుగా సుమారు ఏభై వేల ఎకరాల అటవీ భూమిని డీనోటిపై చేసి రాజధాని అవసరాలకు వాడుకునేందుకు అవకాశం ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి ప్రకాష్ జవదేకర్ చెప్పారు. కొద్ది రోజుల క్రితం పార్లమెంటుకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈ విషయం చెప్పారు. ఇప్పటికే ముప్పై మూడువేల ఎకరాలను సమీకరించామని ఎపి ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు అదనంగా ఏభైవేల ఎకరాల అటవీ భూమిని సమకూర్చుకుంటోంది. ఇది కాక ప్రభుత్వ భూమి కొంత ఉంటుంది. మొత్తం మీద అంతా కలిపి లక్ష ఎకరాల భూమిని రాజధాని కింద కృష్ణ, గుంటూరు జిల్లాలలో సమీకరించుకోవడంలో ఎపి ప్రభుత్వం సఫలం అయింది. అటవీ భూమికి సంబంధించి మార్పు నిమిత్తం, దానికి ప్రత్యామ్నాయంగా అడవుల అభివృద్ధి చేయడానికి కేంద్ర నిపుణుల బృందం అమరావతికి రావాల్సి ఉంది.

# ఇండ్ల అద్దె పై కొత్తచట్టం

## - మంత్రి వెంకయ్య



**న్యూఢిల్లీ :** ఇండ్ల అద్దె నిబంధనలను క్రమబద్ధీకరిస్తూ కొత్తచట్టాన్ని తీసుకువస్తామని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ఎం వెంకయ్య నాయుడు మంగళవారం లోక్‌సభలో వెల్లడించారు. జాతీయ పట్టణ అద్దెగృహ విధానాన్ని రూపొందిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు. రియల్ ఎస్టేట్ క్రమబద్ధీకరణ అభివృద్ధి బిల్లుపై సభలో జరిగిన చర్చకు ముక్తాయింపుగా వెంకయ్య మాట్లాడారు. దేశంలో అద్దె ఇండ్లల్లో నివసించే వారి సంఖ్య పెరుగుతున్నదని, దీనిపై ఒక ఆధునిక బిల్లు రూపకల్పన పెద్ద సవాలుగా ఉందని అన్నారు. ఈ దిశగా సభ్యుల సహకారాన్ని ఆయన అర్థించారు. కాగా బయెటెక్నాలజీ ప్రాంతీయ కేంద్రం బిల్లును శాస్త్ర, సాంకేతిక శాఖమంత్రి హర్షవర్ధన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. యూపీలోని ఫరీదాబాద్‌లో పరిపాలనా ఉత్తర్వులు ద్వారా ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూబ్ ఆఫ్ సైన్స్ తరహా హోదా కల్పించే ఉద్దేశంతో ఈ బిల్లును రూపొందించారు. ఈ సంస్థ సుశిక్షితులైన బయో టెక్నాలజిస్టులను దేశానికి అందిస్తుందని హర్షవర్ధన్ అన్నారు. బిల్లును సభలో ప్రవేశపడుతూ, యునెస్కో సహకారంతో దీనిని ఏర్పాటు చేసినట్టు మంత్రి తెలిపారు. రాజ్యసభలో ఆస్తుల బిల్లును సెలక్టు కమిటీకి నివేదించారు. లోక్‌సభ ఇటీవలే ఆమోదించిన ఈ బిల్లును బీజేపీ సభ్యుడు భూపిందర్‌యాదవ్ నేతృత్వంలోని సెలక్టు కమిటీ పరిశీలించిన అనంతరం రాజ్యసభ ముందుకు వస్తుంది.

# ఉపాధి హామీ ప్రణాళికలు అందించండి

## కలెక్టర్ కాంతిలాల్


అధికారులతో సమీక్ష జరుపుతున్న కలెక్టర్ కాంతిలాల్ దండె

**రాజధాని ప్రతినిధి- గుంటూరు :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో వివిధ శాఖల పరిధిలో చేపట్టవలసి పనులపై కార్యాచరణ ప్రణాళికలను అందించాలని జిల్లా కలెక్టర్ కాంతిలాల్ దండె సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సోమవారం జిల్లా పరిషత్ సి.ఇ.ఓ. చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టవలసిన పనులు, వాటికయ్యే ఖర్చు వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో అందించాలని ఆయన సూచించారు.

నివేదిక నిర్దేశించిన లక్ష్యాల సాధన దిశగా ఉండాలని చెప్పారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రధాన గ్రామాలకు అనుసంధానం లేని శివారు గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పనపై దృష్టి సారించాలని పంచాయితీ రాజ్ అధికారులకు ఆదేశించారు. పనులు శాశ్వత ప్రాతిపదికను జరిగేలా చూడాలన్నారు. జల వనరుల శాఖ పరిధిలో చెక్ డ్యాం, గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో వసతి గృహాలు, పాఠశాలలు, కమ్యూనిటీ హాల్స్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలు తదితర శాఖల పనులకు సంబంధించిన నివేదిక అందజేయాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్. 2. ముంగా వెంకటేశ్వరరావు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ బి.సుబ్బారావు, డ్వామా పి.డి. శ్రీనివాసులు, పంచాయితీ రాజ్ ఎస్.ఇ. జయరాజ్, జల వనరుల శాఖ ఎస్.ఇ. చౌదరి, డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నారాయణుడు, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ కృపాదాస్, మత్స్యశాఖ డి.డి. బలరాం, పశు సంవర్ధక అటవీ, ఉద్యానవన, ఆర్.డబ్ల్యు. ఎస్.తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మతి మరుపుతో ఇబ్బంది పడుతున్న సోనియా


సోనియా గాంధీ

**రాజధాని వార్తా ప్రతినిధి-ఏలూరు**

కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ అంటే ఎవరికైనా ఠక్కున ఆమె రూపం గుర్తుకు వస్తుంది... వేగవంతమైన నడక, తడబడకుండా బిగ్గరగా, సూటిగా మాట్లాడే ఆమె పద్ధతి గుర్తుకొస్తుంది.. కానీ వయస్సు పెరుగుతున్న కొద్దీ సోనియాలో మునుపటి వేగం తగ్గుతోందని ఆ పార్టీ వర్గాలు అంటున్నాయి. తాజాగా పార్లమెంటులో ఏపి విషయంలో పోరాటానికి రెడీ అయిన ఆమె పలు సందర్భాల్లో మాట్లాడుతున్నప్పుడు తడబడడం..పొరపాటు పడడం.. తనకు తెలియకుండా తప్పులు మాట్లాడడం వంటివి జరిగాయి.

దీంతో సోనియాలో వార్ధక్య లక్షణాలు కనిపిస్తున్నాయని.. ఆమెకు మతిమ రుపు ఎక్కువవుతోందని కాంగ్రెస్ జాతీయ నేతలు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్య స్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను ఎన్డీయే ప్రభుత్వం నెరవేర్చడంలేదని ఎపి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఆ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి మొరపెట్టుకున్నారు. ఆ తరువాత సోనియా గాంధీ ప్రసంగిస్తూ.. ఎన్డీయే ప్రభుత్వం తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. అయితే... ఆ సందర్భంగా ఆమె రెండేళ్లుగా అధికారంలో ఉన్న యూపిఏ ప్రభుత్వం ఏమి చేస్తున్నదంటూ నోరు జారారు. దీంతో అక్కడున్న ప్రజాప్రతినిధులు విస్తుపోయారు. అధికారంలో ఉన్నది ఎన్డీయే కదా..? అధికార పక్షాన్ని విమర్శించబోయి మేడమ్ సొంత కూటమి పైనే దుమ్మెత్తి పోస్తున్నారేమిటని ఆశ్చర్యపోవడం కాంగ్రెస్ నేతల వంతైంది. పలుమార్లు ఆమె ఎన్డీయే అనడానికి బదు లుగా యూపిఏ ప్రభుత్వం అంటూ ప్రస్తావించారు. అంతే కాకుండా గతంలో అనర్గళంగా మాట్లాడే సోనియా ఇటీవల కాలంలో మాటల కోసం కూడా తడుముకుంటున్నారని చెబుతున్నారు.

# డీఎస్పీ వ్యాను ఢీకొని వీఆర్వో మృతి

**రాజధాని ప్రతినిధి- ఏలూరు :** సీఎం పేషీ డీఎస్పీ వ్యాను ఢీకొనడంతో ఓ గ్రామ రెవెన్యూ అధికారి ప్రాణాలు కోల్పోయాడు. పశ్చిమగోదావరి జిల్లా ఉంగటూరు మండల కేంద్రం వద్ద గత ఆదివారం సాయంత్రం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కుక్కునూరు వీఆర్వో నేదూరి షణ్ముఖ రాంబాబు(44) బైక్‌పై వెళుతుండగా.. ఏలూరు నుంచి తాడేపల్లిగూడెం వైపునకు వెళుతున్న డీ.ఎస్పీ జోషి వాహనం ఉంగుటూరు వద్ద వద్ద ఢీకొంది. దీంతో వీఆర్వో రాంబాబు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం తర్వాత డీఎస్పీ వ్యానును డ్రైవర్ ఆపకుండా ముందుకు పోనివ్వడంతో గ్రామస్తులు ఏడు కిలోమీటర్ల మేర వెంబడించి ఎట్టకేలకు వ్యాన్‌ను అడ్డగించి వెనక్కు తీసుకువచ్చారు. ఉంగటూరు మండల కేంద్రంలో వ్యానులో ఉన్న డీఎస్పీ జోషి, డ్రైవర్‌లను రహదారిపై నిర్బంధించారు. న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుని బంధువులు రాస్తారోకో నిర్వహించారు.


# స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

**రాజధాని ప్రతినిధి- గుంటూరు :** ప్రతి పాఠశాలలో కనీసం 32 మంది పిల్లలతో స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రూపులను ఏర్పాటు చేసి ఆ విద్యార్థులను స్వచ్ఛభారత్‌లో పాల్గొనేలా చేయాలని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసులు రెడ్డి సూచించారు. స్టాల్ గరల్స్ హైస్కూల్‌లో భారత్ సౌట్స్ అండ్ గైడ్స్ ఆధర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఇఓ ప్రసంగించారు. ప్రతి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయాలని ఈ సందర్భంగా సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలను అందజేస్తామని ఆయన తెలిపారు. అనంతరం డీఈవో పాఠశాలలో మొక్కలు నాటారు. సౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారత్ సౌట్స్‌అండ్ గైడ్స్ అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుని హేమలత, సౌట్స్ అండ్ గైడ్స్ ఉపాధ్యాయులు ఎన్.మల్లేశ్వరి, సురేఖ, చలమయ్య స్కూల్ స్కౌట్ ఉపాధ్యాయులు ఆర్.సాంబశివరావు, వర కమలకుమారి తదితరులు పాల్గొని పాఠశాలలో మొక్కలు నాటుట, పరిసరాలను పరిశుభ్రం చేయడం తదితర కార్యక్రమాలను నిర్వహించారు.


మొక్క నాటుతున్న డీఈఓ శ్రీనివాసులురెడ్డి, స్కౌట్ విద్యార్థులు


సభలో ప్రసంగిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాసులురెడ్డి

## రాజధానిలో బహుళ అంతస్తుల



**రాజధాని ప్రతినిధి, తుళ్లూరు :** రాజధాని తుళ్ళూరు ప్రాంతంలో బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. ఇంతవరకు ఒక అంతస్తు లేదా రెండు అంతస్తులకు పరిమితమైన గ్రామాల్లో నేడు బహుళ అంతస్థులు సర్వసాధారణమయ్యాయి. ఎక్కడ చూసినా వీధుల్లో కనీసం ఒకటయినా బహుళ అంతస్తుల భవనం కనిపిస్తుండటంతో గ్రామాల్లో పనులకు కొదవ లేకుండా పోతోంది. ఇక్కడ గతంలో ప్రజలకు పొలం పనులు మాత్రమే ఉండేవి. భవన నిర్మాణాలతో టాం మేస్త్రీలు, వడ్రంగం, పెయింటింగ్ తదితర వృత్తుల వారికి చేతి నిండా పని దొరుకుతోంది. బయటి ప్రాంతాల నుంచి కూడా వర్కర్లు వచ్చి ఉపాధి పొందుతున్నారు. అయితే స్థానికంగా పొలం పనులు తప్ప మరేమీ తెలియని వారు మాత్రం ఉపాధి అవకాశాలను వినియోగించుకోలేకపోతున్నందుకు ఆవేదన చెందుతున్నారు.



# రాజధానిలో మండుతున్న ఎండలు


వెలగపూడిలో పబ్లిక్ టాప్ కింద స్నానం చేస్తూ ఉపశమనం పొందుతున్న వ్యక్తి

**రాజధాని ప్రతినిధి :** వేసవి ప్రారంభంలోనే భానుడు విశ్వరూపం ప్రదర్శిస్తున్నాడు. మార్చిలోనే మండుతున్న ఎండలతో రాజధాని ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారు. రాజధానిలో కృష్ణానది తీర ప్రాంతాలైన రాయపూడి, తుళ్ళూరు, లింగాయపాలెం, ఉద్దండ రాయపాలెం, వెంకటపాలెం ప్రతి సంవత్సరం వేసవి కాలంలో ఎండవేడిమి రాష్ట్రంలోని అన్ని ప్రదేశాలకన్నా కొద్దిగొప్పో తక్కువగా ఉండేవి. ఇక్కడ భూముల్లో అరటి, నిమ్మపంటలు అత్యధికంగా ఉండడమే దీనికి ప్రధాన కారణం. వాటికి రోజూ నీటి తడులు పెట్టడం వలన భూ ఉపరితల భాగంలో తడి నేలలుగా ఉండేవి. నదీ తీరప్రాంతం కాబట్టి నదిలో నీరు ఉండటం వలన భూగర్భ జలాలు 30 నుంచి 100 అడుగులోపు ఉండేవి. ఎప్పుడూ చల్లగా కోనసీమ ప్రాంతంలా ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా మారింది. రాజధానికి రైతులు అందరూ భూములు పూలింగ్‌కు ఇవ్వడంతో పంట సాగు దాదాపుగా సంవత్సర కాలంగా నిలిచిపోయింది. దీనివలన పంటలకు ఆరు తడులు దాదాపుగా ఆగిపోయాయి. మరోవైపు కృష్ణానదిలో నీరు క్రమక్రమంగా ఇంకిపోతోంది. ఈ పరిస్థితిల్లో సాధారణంగా భూగర్భజ లాలు కూడా ఇంకిపోతూ భూ తాపం పెరిగి క్రమంగా వేడెక్కుతోంది. ఎల్లవేళలు పనులతో కళకళలాడే పొలాలు నేడు పనులు లేని దుస్థితి నెలకొంది. దీంతో వారు పట్టణాలకు వలస వెళ్లాలన్నా ఈ ఎండలకు తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. పురుషులకు కొంతవరకు హెల్మెట్లు ఎండ నుంచి రక్షణ కల్పిస్తుంటే మహిళలు ఎండవేడిమి తట్టుకోలేక పైట చెంగులు అడ్డు పెట్టుకుంటున్నారు. ఏకంగా కొంతమంది ఎండలో ప్రభుత్వ కళాశాలలు దగ్గర స్నానం చేస్తూ వేసవి తాపాన్ని తీర్చుకుంటున్నారు. పంటల సాగులేక ఎండిపోతుంటే మరో పక్క రాజధాని తుళ్ళూరులోని మెట్ట పొలాల్లో పిచ్చి చెట్లు, ఎత్తుగా ఎదిగిపోయి అడవులను తలపిస్తున్నాయి. పచ్చని చెట్లు కరువై పశుగ్రాసం కోసం గేదెలు, ఆవులు, ఇతర జీవులు ఆహారం కోసం అలమటిస్తున్నాయి.


ఎండిన చెట్లలో పశుగ్రాసం వెదుకుతున్న జీవాలు

క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎన్. రామోహనరావు : 8801933160, మందడం.

దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

వివాహ బంధం
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

REALESTATE

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

నవ్యాంధ్రరాజధాని అమరావతి సీడ్ క్యాపిటల్ రింగులో ల్యాండుపూలింగ్‌లో ఇచ్చిన జరీబు పొలం 40 సెంట్లు కలదు. సంప్రదించండి 9440662699
Google Co-ordinates
16.561657, 80.476594

రేమండ్ టైలర్స్
మెయిన్ బజారు, తుళ్ళూరు

చంద్రిక ట్రేడర్స్
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

## చదువుల తల్లి
# 'సరస్వతీ దేవి పెద్దింట్లమ్మ'

**- పార్వతీ దేవిని పెద్దమ్మగా కొలిచిన తెలుగు భీముడు**





- అమ్మవారి ఆలయ దర్శనం మరపురాని మధురానుభూతి... ఇఓ ఆకుల కొండల రావు

రాజధాని ప్రతినిధి -ఏలూరు :

*12 -13 శతాబ్దాల కాలం నాటి కమలాకరపురం (నేటి ఏలూరు) పద్మినీపురం (గణపవరం) కొలనువీడు (నేటి కొల్లేటికోట)గా చారిత్రక ఆధారాలున్న కాలం నాటి నుండి వేంగీ-చాణుక్యరాజుల పాలన కాలంలో 'కొలను విషయ' ' సాగర విషయ' పెద్దింట్లమ్మ జాతర కనువిందు చేస్తోంది. కొల్లేటి ప్రజానీకానికి ఈ అమ్మవారి కమలాకరపురం (నేటి ఏలూరు) జాతర ఒక పెద్ద పండుగ వంటిది. ప్రాచీన కాలంలో మేడలు, మిద్దెలు, దేవశాలు, కాలగర్భంలో కలిసిపోయినా ఒక్క కొల్లేటి కోట లంకలోని పెద్దింట్లమ్మ గుడి నేటికీ చారిత్రక ఆనవాలుగా నిలుస్తోంది.*

**చరిత్ర చెప్పిన సత్యమిది :**

పిఠాపురం శాసనాన్ని బట్టి అగస్త్యుడు సముద్ర జలాన్ని ఇంకించినట్లుగా కొల్లేరు నీరు ఇంకించి తోడించి కొల్లేరు మద్యలో ఎత్తైన ఒక అభేధ్యమైన దుర్గాన్ని నిర్మించారు. ఈ కోట చుట్టూ 150 గజాల రాజ హస్తాల వెడల్పు, 7 నిలువుల లోతు, 3 కోశాల చుట్టుకొలత గల ఒక అద్భుత అగడ్త ఉండేదని చరిత్ర చెబుతోంది. ఈ కోటలో విలువైన సంపద ఉన్నట్లు కూడా చరిత్ర చెబుతోంది. ఈ కోట దుర్గంలో సంపద నిక్షేపాలు ఒక కోట పరిసర ప్రాంతాల్లో వజ్రవైడూర్యాలతో నిక్షిప్తమై ఉన్నట్లు చారిత్రక సమాచారం. అయితే అక్కడ సంపదతో పాటు అక్కడ ఉన్న మేడలు మిద్దెలు, దేవశాలు భూగర్భంలో కలిసిపోయినట్లు చైనా బౌద్ధ మత యాత్రికుడు హుయాన్‌త్సాంగ్ రచనలు, దండి మహాకవి రచించిన దశకు మార చరిత్రలో మరికొన్ని విశేషాలు వెలుగు చూపిస్తున్నాయి. ఈ గ్రామానికి క్రీ॥శ॥ 10-11 శతా బ్దాలలో "వేంగి చాణిక్య రాజులు" వైవాహిక బాంధవ్యాలు ఉండేవని కమలాకరపుర వల్లభుల శాసనాలు క్రీ॥శ॥ 12-13 శతాబ్దాల్లో వెల్లడైంది. కమలాకరపురం, పద్మినీపురం, కొలనువీడు పురాణాలు ఆధారం గా పెద్దింట్లమ్మ గుడి ప్రాంతాన్ని కొల్లేటి కోటగా పురాణ రచయితలు గుర్తించారు. అక్కడ చారిత్రక ఆధారాల ప్రకారం క్రీస్తు శకం. 1076లో విజయాధిత్యుని మరణంతో వేంగీలో చాణిక్యరాజుల పాలన పశ్చిమ గోదావరి జిల్లాలో అంతరించింది. రాజరాజనరేంద్రుని కుమారుడు రాజరాజేంద్రచోళుడు తల్లి తరపున వార సత్వముగా "కాంచీపురచోడ సింహాసనం" గెలుచుకొని కులొత్తుంగ చోళుడుగా ఈ ప్రాంతంలో రాజ్యపాలన చేశాడు. వేంగీని పరిపాలించిన ఆయన కుమారుడు యుద్ధంలో వీర మరణం పొందాడు. వేంగి రాజ్యం.. పరుల పాలు కాకుండా కులోత్తుంగ చోళుడు వెలనాటి చోళవీరుని దత్తపుత్రునిగా స్వీకరించి, సర్వాధికారాలు ఇచ్చాడు.



కొల్లేరు పెద్దింట్లమ్మ ఆలయం

అయితే అతడికి సర్వాధికారాలు ఇవ్వడంతో రాజ్యంలో మండలేశ్వరుల తిరుగుబాటు ఏర్పడింది. ఈ తిరుగుబాటు చేసిన వారిలో కొలనువీడు (నేటి కోటలంక) మండలేశ్వ రుడైన తెలుగు భీముడు కూడా ఉన్నాడు. ఆయన పేరుతో వెలసిన గ్రామమే నేటి భుజబల (భీమ) పట్టణంగా చరిత్రకారులు గుర్తించారు. ఈ తెలుగు భీముడు మిగిలిన తిరుగుబాటుదారులతో కలసి పిఠ్మపురం (నేటి పిఠాపురం) చాళుక్యరాజుని నజయాదిత్య చక్రవర్తిగా, వేంగీశ్వరునిగా చేశాడు. పార్వతీ దేవిని పెద్దమ్మగా కొలిచిన చక్రవర్తి ఆయనే. ఈ అమ్మవారి ఆలయానికి 3 మైళ్ల దూరంలో గోకర్ణేశ్వర పురంలో వెలిసిన గోకర్ణేశ్వర స్వామి వారికి కళ్యాణోత్సవం కడువైభవంగా జరుగుతుంది. ఈ కళ్యాణోత్సవానికి కొల్లేటి కోట పెద్ద జనారణ్యంలా తరలివస్తుంది.

## జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల బిల్డింగ్ కో ఆపరేటివ్
# సొసైటీ అధ్యక్షుడిగా ఆళ్ల తాతారావు



ఆళ్ల తాతారావు



చెన్నూరు నాంచారయ్య



షేక్ ఆలీ

**రాజధాని ప్రతినిధి- ఏలూరు :** పశ్చిమ గోదావరి జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం బిల్డింగ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడుగా ఆళ్ల తాతారావు ఎన్నికయ్యారు. సొసైటీ కార్యదర్శిగా చెన్నూరు నాంచారయ్య, ఉపాధ్యక్షుడుగా షేక్‌ఆలీ, సంయుక్త కార్యదర్శిగా బి.కోటేశ్వరరావు, కోశాధికారిగా ధనుకొండ సత్యన్నారాయణ, డైరెక్టర్‌లుగా యండమూరి నాగరాజు, బి.సాంబశివరావు, ఎన్నికైనట్లు పశ్చిమగోదావరి జిల్లా ప్రభుత్వ, స్థానిక సంస్థల డ్రైవర్స్ కోపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించిన అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె. నాగమోహన్‌రావు ప్రకటించారు.

## రుణ మాఫీ కోరుతూ
# 21న కౌలు రైతులు ఛలో విజయవాడ




ఏలూరులో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న కౌలు రైతులు

**రాజధాని వార్తా ప్రతినిధి-ఏలూరు** కౌలు రైతులు, రైతు మిత్ర గ్రూపుల రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 14వ తేదీన ఏలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రుణమాఫీ చేయాలని, గుర్తింపుకార్డులు, రుణాలు, సాగునీరు ఇవ్వాలంటూ నినాదాలు చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో కౌలు రైతులు, రైతుమిత్ర గ్రూపుల రుణమాఫీకి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. రుణమాఫీ కాక వడ్డీల భారం పెరిగిపోతుందన్నారు. చట్ట ప్రకారం కౌలు రైతులందరికీ రుణ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ నెల 21న ఛలో విజయవాడకు రావాలని కోరారు. అనంతరం తహశీల్దార్ ప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు.

# ' దేశం 'పార్టీ బాధ్యతలు రాజబాబుకు ఇవ్వాలి

**రాజధాని పత్రినిధి కాకినాడ, :** తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రత్తిపాడు నియోజ కవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పర్వత శ్రీ సత్యనారాయణ మూర్తి(చిట్టిబాబు) మరణంతో నియోజకవర్గపు పార్టీ బాధ్యతలను ఆయన సోదరుడు పర్వత గుర్రాజు (రాజబాబు) కు ఇవ్వాలని నియోజకవర్గ కార్యకర్తలు తీర్మానించారు. ఈ మేరకు శంఖవరం మండలం కత్తిపూడిలోని శ్రీరాజావత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ రావు బహుదూర్ ధర్మసత్రం ఆవరణలో నిర్వహించిన ఓ ప్రత్యేకసమా వేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్ పర్వత శ్రీసత్యనారాయణమూర్తి సంస్మరణ సభను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బద్ది రామారావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలుత దివంగత నేత శ్రీసత్యనారాయణమూర్తి చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనంతో ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీ సత్యనారాయణమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని వారు అంతా భగవంతుని ప్రార్థించారు. అనంతరం ఆయా ప్రాంతాల ప్రతినిధులు సభలో మాట్లాడారు. నియోజకవర్గానికి ఇన్‌చార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే శ్రీసత్యనారాయణ మూర్తి కొనసాగుతూ ఇటీవల మరణించిన నేపథ్యంలో నియోజ కవర్గ పార్టీలో ఏర్పడిన నాయకత్వ కొరతను భర్తీ చేసేందుకు ఇన్‌చార్జ్ బాధ్యతను ఇప్పటికే నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న దివంగత నేత సోదరుడు రాజబాబుకే అప్పజెప్పి సముచిత గౌరవాన్ని ఇవ్వవలసిందిగా రాష్ట్రపార్టీ అధినాయకత్వాన్ని ఏకగ్రీవంగా కోరాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. ఒకప్పటి నియోజకవర్గం పార్టీ నేత, తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పర్వత సుబ్బారావు మరణించిన అనంతరం ఆబాధ్యతను నిర్వహించే సరైన నాయకుని అన్వేషణలో భాగంగా నియోజకవర్గ నాయకులు చిట్టిబాబును ఎంపిక చేశారు. చిట్టిబాబు సౌమ్యుడు, మృదుస్వభావి అయి నందున ఆయన రాజకీయాల్లో రాణిస్తారా అని తొలుత నియోజకవర్గ ప్రజలు సందేహిం చినప్పటికీ నియోజకవర్గంలోని ముఖ్యనే తలంతా చిట్టిబాబు వెన్నంటే ఉండి సాటి లేని మేటి నాయకుడుగా చిట్టిబాబు ఎదిగేందుకు ప్రజలు కృషి చేశారు. అదే మాదిరి పరిస్థితి నేడు నియోజకవర్గంలో నెలకొన్న నేపథ్యంలో చిట్టిబాబు మాదిరిగానే రాజబాబు నెమ్మదస్తుడు, మృదుస్వభావి, రాజకీయ అనుభవం అంతగా లేకపోయినప్పటికి రాజబాబుకే నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ బాద్యతలు రాష్ట్రపార్టీ అప్పగించేలాగ ఒప్పించాలని, ఆమేరకు రాజబాబు రాజకీ యంగా నిలదొక్కుకుని తద్వారా ప్రజలకు సేవచేసేందుకు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలు వెన్నంటే ఉండాలని కోరింది.



సంస్మరణ సభలో మాట్లాడుతున్న టిడిపి మండల అధ్యక్షుడు బద్ది రామారావు, వేదికపై నాయకులు

చిట్టిబాబుకు రాజకీయ వారసుడు రాజబాబే అని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు తీసుకునేందుకు రాజబాబే సరైన నాయకుడని, మరెవరూ సమర్థులు లేరని వారు పేర్కొంటూ రాజబాబును గనుక నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమించేందుకు రాష్ట్రపార్టీ అదిష్టానం సుముఖత వ్యక్తం చేయకపోతే రాజబాబు భార్య జానకిదేవికైనా ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కార్యకర్తలు నిర్ణయించారు. రాజబాబుకు, ఆయన సతీమణికి అనుకూలంగా తీర్మానించిన ఈ సమావేశంలో కిర్లంపూడి మార్కెట్‌యార్డు చైర్మన్ కొమ్ముల కన్నబాబు, జడ్‌పిటిసి గంగ, శంఖవరం ఎంపిపి బద్ది మణి, కత్తిపూడి సర్పంచ్ సాల్మన్‌రాజు, వజ్రకూటం సర్పంచ్ కీర్తి సుబాష్, కత్తిపూడి టిడిపి నాయకులు ఉల్లి వీరభద్రరావు, గౌతు దొరబాబు, వెన్నా శివ, గౌతు నాగు, పలువురు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# శ్రీపర్రు జెడ్పీ హైస్కూల్ స్థలం ఆక్రమణ



పాఠశాల స్థలంలో కడుతున్న ఆక్రమ నిర్మాణాలు

**రాజధాని ప్రతినిధి-ఏలూరు :** దెందులూరు నియోజకవర్గం శ్రీ పర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన 69 సెంట్ల స్థలాన్ని పక్కనే నివాసం ఉంటున్నవారు ఆక్రమించారని ఏలూరు తహశీల్దార్‌కు ఫిర్యాదు అందింది. శ్రీ పర్రు జెడ్పీహైస్కూల్ స్థలాన్ని ప్రభుత్వ సర్వేయర్ ద్వారా సర్వే చేయించి ఆక్రమణలు తొలగించాలని అర్జీదారుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్థలాన్ని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు ఘంటశాల మంగమ్మ అనే మహిళ దానం చేశారని, మంగమ్మ స్థలంగా పిలువబడే ఆ స్థలాన్ని నేడు అక్రమార్కులు ఆక్రమించుకుని నిర్మాణాలు చేస్తున్నారని ఘంటశాల ప్రసాద్, ముంగర రామకృష్ణ, ముంగర సుబ్బారావు, ఘంటసాల శివ తదితరులు ఆ ఫిర్యాదులో పేరొన్నారు.

# వీరవల్లిలో వైసిపి 6వ వార్షికోత్సవ వేడుకలు

**రాజధాని ప్రతినిధి -హనుమాన్‌జంక్షన్ :** వీరవల్లి గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 6వ ఆవిష్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి గూడవల్లి రత్న సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు నందమూరి చంద్రశేఖర్, వార్డు మెంబర్లు కొడేబోయిన బాబి, మాచినేని రామచంద్రరావు, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



వైఎస్సార్ సీపీ వార్షికోత్సవంలో పాల్గొన్న పార్టీ నేతలు, కార్యకర్తలు

# సిఆర్‌డిఎ పరిధిలో రంగన్నగూడెం

**వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు**



సీఆర్‌డీఏ అధికారులకు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామ పెద్దలు

**రాజధాని ప్రతినిధి- హనుమాన్ జంక్షన్ :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ పంచాయతీని క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అధారిటీ (సిఆర్‌డిఎ) కమిషనరేట్ పరిధిలో చేర్చడంపై గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజా ప్రతినిధులు అభ్యంత రాలు వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని రంగన్న గూడెం, సింగన్నగూడెం గ్రామాలు జాతీయ రహదారికి 2 కిలోమీటర్ల దూరంలో రైల్వే ట్రాక్‌కు పక్కనే ఉన్నాయి. ఈ రెండు గ్రామాలకు పడమర వైపు 150 ఎకరాల్లో టెక్స్‌టైల్స్, స్పిన్నింగ్ మిల్స్, ప్యాలికేషన్ యూనిట్లు, రైసు మిల్లులతో పాటు ఇతర చిన్న తరహా పరిశ్రమలతో బాటు భారీ పరిశ్రమలు ఉన్నాయని వారు చెప్పారు. గ్రామ రెవిన్యూ పరిధిలో 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఇటీవల ప్రకటించిన సిఆర్‌డిఎ ముసాయిదాలో ఈ రెండు గ్రామాలను చేర్చి ఈ ప్రాంతాన్ని అగ్రి కల్చర్ ప్రోటెక్షన్ జోన్‌గా చూపించడం వల్ల అభివృద్ధి కుంటుపడి చిన్న పరిశ్రమలు, మౌళిక సదుపాయాల కల్పనకు సంబంధించిన యూనిట్లు ఈ గ్రామాల్లో వచ్చే అవకాశం కోల్పోయి వ్యవసాయ భూముల రేటు తగ్గిపోయి సన్న చిన్న కారు రైతులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని వారు ఆరోపిస్తున్నారు. దీని వలన భారీ పరిశ్రమలకు అనుబంధంగా చిన్న చిన్న అనుబంధ యూనిట్లు వచ్చే అవకాశం కూడా ఈ ప్రాంత వాసులు కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని సిఆర్‌డిఎ పరిధి నుండి మినహాయించాలని వారు కోరుతున్నారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం సర్పంచ్ ప్రసన్నరావు, ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు, తుమ్మల దశరథరామయ్య, మోవ్వా శ్రీనివాసరావు, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు సిఆర్‌డిఎ అధికారులను కలసి వినతిపత్రం సమర్పించారు.

## సహ చట్టం దరఖాస్తుకు స్పందించని తహశీల్దార్‌కు నోటీసు

**రాజధాని ప్రతినిధి - హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం కోడూరు పాడు గ్రామానికి చెందిన ఎం.సుబ్రమ్మణ్యం బాపులపాడు తహశీల్దార్‌కు నాలుగు నెలల క్రితం సహ చట్టం కింద దరఖాస్తు చేశారు. అయితే నాలుగు నెలలు గడచినా ఎటువంటి సమాచారం అందకపోవడంతో మొదటి అప్పీలుగా నూజివీడు సబ్ కలెక్టర్ ను ఆశ్రయించారు. దీంతో బాపులపాడు తహశీల్దార్‌ను గోపాలకృష్ణను ఈ నెల 19వ తేదీ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో హాజరు కావాల్సిందిగా సబ్ కలెక్టర్ ఆదేశించారు.

# హస్తకళలు సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నాలు

**రాజధాని ప్రతినిధి-ఏలూరు :** భారతీయ సంస్కృతీ సంప్రదాయాలకు చిహ్నాలుగా నిలిచే ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ మినిస్ట్రీ ఆఫ్ టెక్స్‌టైల్స్ (న్యూఢిల్లీ) ఆధ్వర్యంలో హస్తకళా రూపాలకు లేపాక్షి ఎగ్జిబిషన్‌ల ప్రదర్శనల ఉత్పత్తి దారులచే నేరుగా అమ్మకాలు ద్వారా మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్న లేపాక్షి సంస్థను ప్రజలు మరింత ఆదరించాలని ఏలూరు నగర పాలక సంస్థ కమిషనర్ యర్రా సాయి శ్రీకాంత్ అన్నారు. ఏలూరులోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన లేపాక్షి ఎగ్జిబిషన్‌ను మార్చి 12 వ తేదీ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సాయిశ్రీకాంత్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయంగా నార సంచులు వాడాలన్నారు. నార సంచులు తయారీ పెరగాలంటే హస్త కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాల్సిందేనన్నారు. హస్త కళలు అభివృద్ధి చెందాలంటే ప్రజల తోడ్పాటు ఎంతో అవసరమని చెప్పారు. హస్త కళాకారులు తయారు చేసిన వస్తువులు ఎక్కువ కాలం మన్నికతో నాణ్యంగా ఉంటాయన్నారు. చరిత్రకు సాక్ష్యాలుగా మిగులుతున్న హస్తకళా వస్తువులను ఇంట్లో ఉంచినా, వస్త్రాలు ధరించినా భారతీయ హుందాతనం కనిపిస్తుందని తెలిపారు. రాజమండ్రి లేపాక్షి షోరూం మేనేజర్ షేక్ సిరాజుద్దీన్, మాట్లాడుతూ దేశం నలుమూలల నుండి, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 70కి పైగా హస్తకళాకారులు తమ వస్తువులను, వివిధ రకాల ఆహార ఉత్పత్తులతో పాటు ఆరోగ్యకరమైన తాటి బెల్లం, అగర్‌బత్తి, చేనేత వస్త్రాలు, వివిధ రకాల అలంకరణ సామగ్రి ఈ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారన్నారు. మార్చి 22వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు. నేరుగా ఉత్పత్తిదారులతో అమ్మకాలు నిర్వహించడం ద్వారా ఓపెన్ మార్కెట్‌తో పోల్చితే తక్కువ ధరకు వస్తువులు లభిస్తాయని ఆయన అన్నారు.




స్వచ్ఛమైన పచ్చళ్ల స్టాల్



చేనేత వస్త్రాల స్టాల్

# చల్లగా... తాగేద్దాం...

పుదీనా, బిర్యానీలతో పాటూ కొన్ని మసాలా కూరల్లో వేసుకోవడం తెలిసిందే. శరీరానికి ఎన్నో పోషకాలు అందించే ఈ పుదీనా వేసవిలోనూ ఎంతో మేలు చేస్తుంది. అందుకే రోడ్డు పక్కన దొరికే పుదీనా రసాన్ని తాగడంతోపాటు అపుడప్పుడూ వీటిని తయారు చేసుకునేందుకు ప్రయత్నించండి.





***1.కావాల్సినవి : పుదీనా, కొత్తిమీర-గుప్పెడు చొప్పున, అల్లం -చిన్నముక్క, యాలకులు-నాలుగు, తాజా బెల్లం తరుగు -రెండున్నర టేబుల్ స్పూన్లు, నిమ్మరసం-చెంచా,***

**తయారీ :** ఓ గిన్నెలో బెల్లం తరుగు తీసుకుని అందులో కప్పు నీళ్ళు పోయాలి. బెల్లం కరిగాక వడకట్టుకోవాలి. ఇప్పుడు మిగిలిన పదార్థాలన్నీ మిక్సీ జారులోకి తీసుకుని మరీ మెత్తగా కాకుండా రుబ్బుకోవాలి. దీన్ని బెల్లం నీటిలో వేసి బాగా కలిపి గ్లాసులోకి తీసుకోవాలి. పుదీనా పాకం సిద్ధం. బెల్లం ఇష్టం లేనివాళ్లు తేనె వేసుకోవచ్చు కావాలనుకుంటే దీన్ని వడకట్టుకుని కూడా తాగొచ్చు.

**2.పెరుగు చేల్చి :** చిక్కని పెరుగు -ముప్పావుకప్పు, పుదీనా తరుగు- పావుకప్పు, బాదంపాలు-కప్పు, చిక్కని చక్కెర పాకం-రెండు స్పూనులు.

**తయారీ :** ఈ పదార్థాలన్నీ మిక్సీ జారులోకి తీసుకోవాలి. అన్నింటినీ చిక్కని మిల్క్‌షేక్‌లా చేసుకుంటే సరిపోతుంది. దీన్ని గ్లాసుల్లోకి తీసుకున్నాక కావాలనుకుంటే రెండు పుదీనా ఆకులు అలంకరించు కోవచ్చు. చల్లగా కావాలనుకుంటే ఐసుముక్కలూ వేసుకోవచ్చు.

**3.స్క్వాష్ :** **కావలసిన పదార్థాలు :** తాజా పుదీనా ఆకులు-రెండు కప్పులు, నిమ్మకాయలు-రెండు, చక్కెర-రెండున్నర కప్పులు, నీళ్లు-గ్లాసు, అల్లం తరుగు-పావుచెంచా.

**తయారీ:** అడుగు మందంగా ఉన్న గిన్నెలో నీళ్లూ, చక్కెరా తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. చక్కెర కరిగి, మరీ ముదురు, మరీ లేతగా కాకుండా మధ్యస్థంగా పాకం అయ్యాక దించాలి. ఇది పూర్తిగా చల్లారాక పుదీనా ఆకుల తరుగుతోపాటు మిగిలిన పదార్థాలన్నీ వేసి ఓ నాలుగైదు గంటలు వదిలేయాలి. ఈ పదార్థాల సారం అంతా పాకంలో కలుస్తుంది. అప్పుడు గాజు సీసాలోకి మార్చుకుని ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. కావల్సినప్పుడల్లా ఓ గ్లాసు చల్లని నీటిలో రెండుమూడు చెంచాలు వేసుకుని తాగొచ్చు. ఈ స్క్వాష్‌లో ఎలాంటి రసాయనాలు ఉండవు. కాబట్టి... రెండు రోజులకోసారి అప్పటికప్పుడు తాజాగా చేసుకుంటే మంచిది.

**4.జీరా పానీ :**

**కావలసిన పదార్థాలు :** పుదీనా ఆకులు- ముప్పా వుకప్పు, చక్కెర-పావుకప్పు, నిమ్మకాయలు-రెండు, ఉప్పు-చెంచా, అల్లం పేస్టు- అరచెంచా, వేయించిన జీలకర్రపొడి-చెంచా.

తయారీ: మిక్సీజారులోకి ఈ పదార్థాలన్నీ తీసుకుని ముద్దలా చేసుకోవాలి. దీన్ని ఓ గిన్నెలోకి తీసుకుని మూడు నాలుగు కప్పుల నీళ్లు పోసి బాగా కలపాలి. ఇందులో ఐసు ముక్కలు వేసుకుని తాగితే చాలు.

**5.రైతా :**

**కావలసిన పదార్థాలు :** కొత్తిమీర-కట్ట, పుదీనా-కట్ట, చిక్కటి పెరుగు-కప్పు, ఉప్పు- తగినంత, పచ్చిమిర్చి-రెండు, వేయించిన జీలకర్రపొడి-ముప్పావు చెంచా, చాట్‌మసాలా-పావుచెంచా.

**తయారీ:** పుదీనా, కొత్తమీర, పచ్చిమిర్చి బాగా కడిగి మిక్సీ జారులోకి తీసుకుని మెత్తని ముద్దలా చేసుకోవాలి. దీన్ని గిలక్కొట్టిన పెరుగులో వేసి బాగా కలపాలి. తరవాత ఉప్పు, జీలకర్రపొడి, చాట్‌మసాలా వేసుకుని బాగా కలిపితే చాలు. పుదీనా రైతా సిద్ధం. దీనిని బిర్యానీలాంటి వాటితోనే కాక చపాతీలతోనూ తినొచ్చు.

# కల్తీతో ప్రజలకు సుస్తీ

**రాజధాని ప్రతినిధి- :** కల్తీ నిరోధక చట్టం ప్రకారం ఆహారపద్ధాలలో కల్తీ జరిగితే ఆ వ్యాపార సంస్థ లైసెన్సును రద్దు చేయటమేకాక, జరిమానా, క్రిమినల్ కేసుపెట్టె అవకాశం ఉంది. అయితే ఆహార పధార్థాలను పరీక్షించడానికి లేబరేటరీలు, ఫుడ్ఇన్‌స్పెక్టర్‌లు లేని కారణంగా ఉన్న ఒకరిద్దరు సిబ్బంది తమ జేబులు నింపుకునే పనిలో ఉన్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని వ్యాపారస్తులు నీరు, పాలు, టీపొడి, నూనె, నెయ్యి ఇతర ఆహార పదార్థాన్నింటిలోను విచ్చలవిడిగా కల్తీ చేయడమే కాకుండా మానవాళికి ప్రకృతి ప్రసాధించిన పండ్లను సైతం కాల్షియం కార్బైడ్‌తో పక్వానికి తీసుకొస్తున్నారు. ఇలా కాల్షియం కార్బైడ్‌తో పండ్లను పక్వానికి తీసుకురావటానికి హైకోర్టు (రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం) తప్పు పట్టినా మన అవినీతి పరులైన ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లు, ప్రజా ప్రతినిధులు కోర్టు యొక్క ఆదేశాలు బేఖాతరు చేస్తూ ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగిస్తున్నారు. ఆహార పదార్థాలు నాణ్యత పరీక్షించవలసిన బాధ్యత నగర, పురపాలక సంస్థలదే.. అయితే ఈ మధ్య కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి వేలకొద్ది మంచినీటిని విక్రయించే ప్లాంట్లు నెలకొల్పుతున్నారు. వీటిలో ఐయస్ఐ గుర్తింపు లేని ప్లాంట్లు ఎన్నో ఉన్నాయి. ఇలాంటి నీటిని నీటని తాగటం వల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఇప్పటికెనా ప్రజాప్రతినిధులు చట్టాలలోని లోపాలను సవరించి , ప్రతి జిల్లా కేంద్రంలోను ఒక ప్రధాన పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తు నిజాయితీ పరులైన ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌లను తగినంతగా నియమించినప్పుడే ఈ కల్తీని నివారించగలమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# అప్రాన్ పనులు ఆరంభం

**రాజధాని ప్రతినిధి- విజయవాడ :** కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజీ దిగువన అప్రాన్ పనుల్ని నీటి పారుధల శాఖాధికారులు ప్రారంభించారు. ప్రకాశం బ్యారేజీ మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో మరమ్మ తులతోపాటు ఉధృతిని తట్టుకునేందుకు అప్రాన్ పనులు చేపడుతునారు. ప్రకాశం బ్యారేజీని గతేడాది నిపుణుల కమిటీ పరిశీలించి దిగువ భాగంలో ఉన్న అప్రాన్‌ను కమిటీ సూచించిన విషయం విదితమే.

**రూ.24 కోట్లతో మరమ్మతులు...** కృష్ణా డెల్టా ఆధునికీకరణ పనుల్లో భాగంగానే ప్రకాశం బ్యారేజీ దిగువన అప్రాన్ పనులు చేయించాలని నీటి పారుదలశాఖ ఇంజనీర్లు గతంలోనే నిర్ణయించారు. 2004,2008లో వచ్చిన వరదలకు గతంలో అప్రాన్ దెబ్బతింది. బ్యారేజీ గేట్లు ఉన్నప్పటికీ అడుగు నుంచి నీరు లీకేజై దిగువ ప్రాంతంలో గుంటలు పడటంతో నదిలో ఇసుక కొట్టుకుపోయే అవకాశముంది. నదికి వరదలు వచ్చినప్పుడు నీటి ఉధృతి ఎక్కువగా ఉంటే బ్యారేజీకి ప్రమాదం వస్తుంది. బ్యారేజీ మనుగడ మరికొంత కాలం సాగాలంటే దెబ్బతిన్నఅంకపాన్ బాగు చేయించాలని నిపుణుల కమిటీ సూచించడంతో ఈ సీజన్‌లో పనులు ప్రారంభించినట్లు ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. బ్యారేజీ దిగువన మట్టి, ఇసుక కొట్టుకుపోకుండా నదిలో ఒకటి, రెండు టన్నుల బరువైన రాళ్లతో గోడలు దానిపైన అప్రాన్ నిర్మిస్తారు. అప్రాన్‌ను కొంత మేర పూర్తిగా కాంక్రీట్, మరి కొంత మేర పెద్దపెద్ద దిమ్మలు వేయనున్నారు. ఈ దిమ్మలకు మధ్యలో ఖాళీలు ఉంచుతారు. దీంతో వరద ఉధృతి వచ్చినప్పుడు దిమ్మలు అటు ఇటు కదిలి సర్దుకుంటాయి మినహా పగిలిపోవడం ఉందని ఇంజనీర్ల చెబుతున్నారు.

**పుష్కరాల నాటికి పూర్తి చేయాలని నిర్ణయం..** పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. దుర్గాఘాట్‌తో సమానంగా అప్రాన్ వద్ద నదీ స్నానాలు చేయడానికి భక్తులు ఆసక్తి చూపుతారు. ఇప్పుడు అక్కడ ఇసుక కొట్టుకు పోవడం, అప్రాన్ ఎగుడుదిగుడుగా ఉండటంతో భక్తులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పనులు ప్రారంభించామని ఇంజనీర్లు చెబుతున్నారు. పుష్కరాలకు మరో ఐదు నెలలు వ్యవధి ఉండటంతో ఈలోగానే పనులు పూర్తిచేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. జూలై, ఆగస్టు నాటికే నదిలో నీరు వచ్చేస్తే అప్పటి వరకు జరిగిన పనుల్ని నిలిపి వేసి, మిగిలిన పనుల్ని వచ్చే వేసవి సీజ్‌లో చేస్తామని చెబుతున్నారు.

# మాల్యా హామీదార్ల ఆస్తులు అమ్మేయండి

## బ్యాంకులకు ప్రభుత్వం ఆదేశం

**ఢిల్లీ :** విజయ్ మాల్యా అంశంపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. మాల్యా వంటి రుణ ఎగవేతదారులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వ రంగ బ్యాంకులకు సర్కారు కొన్ని ఆదేశాలు జారీ చేసింది. రుణాల ఎగవేత విషయాల్లో ప్రమోటరు డైరెక్టర్ల వ్యక్తిగత హామీలను సత్వరం విక్రయించాలని సూచించింది. తద్వారా కంపెనీలు చెల్లించాల్సిన రుణాలను రికవరీ చేసుకోవాలని మార్గనిర్దేశం చేసింది. ఆ మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఆర్థిక శాఖ ఆదేశాలు జారీ చేసింది. కంపెనీలు, రుణాలను ఎగవేసిన సంవత్సరంలో, హామీదార్లు నుంచి రుణాలను రాబట్టుకోవడంలో బ్యాంకులు ముందుకెళ్లడం లేదని ఆర్థిక శాఖ గుర్తు చేసింది. అందుకే రిజర్వ్ బ్యాంక్‌తో చర్చల అనంతరం తాజా ఆదేశాలను జారీ చేసింది. బకాయిలకు సంబంధించి చెల్లింపులు వచ్చే సంకేతాలు కనిపించనపుడు వెంటనే హామీదార్లపై చర్యలు తీసుకోవడం మంచిదని అందులో సూచించింది. బ్యాంకులు రుణ రికవరీ ట్రిబ్యునల్ (డీఆర్‌టీ)ను సంప్రదించాలని వివరించింది. హామీదార్లపై సర్ఫాయసీ చట్టం, ఇండియన్ కాంట్రాక్ట్ తదితర చట్టాల కింద చర్యలు తీసుకోవాలని సూచించింది. ఇండియన్ కాంట్రాక్ట్ చట్టం కింద హామీదారు తన వద్ద ఉన్న షేర్లను తనఖా పెట్టి ఉంటే.. ఈ షేర్లను విక్రయించడానికి బ్యాంకులకు అధికారం ఉంటుంది. ఒక వేళ హామీదారు ఎటువంటి ఆస్తులను హామీగా పెట్టకున్నా, ఆ హామీదారుడి ఆస్తులను జప్తు కోరుతూ డీఆర్‌టీకి బ్యాంకులు వెళ్లవచ్చని ఆర్థిక శాఖ తన ఆదేశాల్లో వెల్లడించింది.

# సచివాలయ నిర్మాణం శరవేగం



(మొదటి పేజీ తరువాయి)

తాత్కాలిక సచివాలయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. జూన్ ఒకటో తేదీ నాటికే నిర్మాణం పూర్తి చేయాలన్న లక్ష్యంతో గుత్తేదారులు పనిచేస్తున్నారు. ఆరు భవనాలకు గానూ ఐదింటి నిర్మాణం మొదలైంది. శాసనసభ భవన నిర్మాణ పనులు ఇంకా ప్రరంభించాల్సి ఉంది. అమరావతిలో తొలి ప్రభుత్వ భవనాలు ఇవే కావడం, రాజధాని నిర్మాణం పూర్తయి శాశ్వత భవనాలు సమాకురే వరకూ ముఖ్యమంత్రి సహా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఇక్కడి నుంచే పనిచేయాల్సి ఉండటంతో వీటి నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. శాసనసభ, శాసన మండలి సమావేశాలూ ఈ ప్రాంగణంలోనే జరుగుతాయి. అందుకే దీనిని ప్రభుత్వం 'మధ్యంతర ప్రభుత్వ భవన సముదాయం'గా వ్యవహరిస్తోంది. స్వల్ప వ్యవధిలోనే భవనాల నిర్మాణం పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ నాణ్యతలో రాజీ పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇంత వరకూ 25 శాతం పనులు పూర్తయినట్టు అధికారులు చెబుతున్నారు. భవన నిర్మాణాలను రూ. 201 కోట్లతో చేపట్టారు. లోపల అలంకరణలు, ఫర్నీచరు,ఈ భవన సముదాయం వెలుపల రహదారులు,నీటి సరఫరా,విద్యుత్ వ్యవస్థల ఏర్పాటుకు మరో రూ. 100 కోట్ల వరకూ వెచ్చించాల్సి ఉంటుందని అంచనా.

30 మీటర్ల లోతు వరకు స్తంభాలు..

తాత్కాలిక సచివాలయ భవనాల కోసం మొత్తం 45 ఎకరాల్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందులో 20 ఎకరాల్లో భవన నిర్మాణం జరుగుతోంది. మిగత స్థలాల్ని వాహనాల పార్కింగ్ వంటి వసతులకు వినియోగిస్తారు. జీ+1 విధానంలో మొత్తం ఆరు భవనాలు నిర్మిస్తున్నారు. శాసనసభ భవనం తప్ప మిగతవన్నీ పొడవు 72 మీటర్లు, వెడల్పు 72 మీటర్లు ఉంటాయి. ప్రస్తుతానికి జీ+1 నిర్మాణాలే చేస్తున్నా, భవిష్యత్తులో మరో ఆరు అంతస్తులు నిర్మించడానికి వీలుగా వీటిని డిజైన్ చేశారు. పునాదులు పటిష్ఠంగా నిర్మిస్తున్నారు. ఆరు భవనాల్ని మూడు ప్యాకేజీలుగా విభజిస్తున్నారు. ఎల్ అండ్‌టీ సంస్థకు రెండు ప్యాకేజీలు, షాపూర్‌జీ పల్లోంజీ కంపెనీకి ఒక ప్యాకేజీ పనులు ఇచ్చారు. ఇక్కడి నేల స్వభావాన్ని దృషిలో ఉంచుకుని పైల్ ఫౌండేషన్ వేస్తున్నాయి. తవ్వుతూ వెళ్లి అక్కడి నుంచి కాంక్రీటు స్తంభాలు నిర్మిస్తున్నారు. వీటినే పైల్స్ అంటారు. గరిష్ఠంగా 30 మీటర్ల లోతూ వరకూ ఇలాంటి స్తంభాలు వేయాల్సి వస్తోంది.

- మొత్తం ఆరు భవనాలకుగానూ 1109 పైల్స్ వేస్తున్నారు. 1200,900,600 మి.మీ చుట్టుకొలత కలిగిన స్తంభాలు వేస్తున్నారు.
- మొదట భారీ రిగ్గులతో రాయి తగిలేంత వరకూ తవ్వుతున్నారు. నేలలోమట్టి పొరల స్వభావాన్ని బట్టి తవ్వే పరికరాన్ని (బకెట్‌లు) మారుస్తున్నారు. లోతుకి తవ్వే క్రమంలో మట్టిపెళ్లలు విరిగి పంపిస్తున్నారు. కొన్ని చోట్ల పాలిమర్ అనే ద్రవరూప పదార్థాన్ని వాడుతున్నారు.
- కావాల్సిన లోతూ వరకూ తవ్విన తర్వాత ఉక్కుతో తయారు చేసిన కేజ్‌లను లోపలికి పంపిస్తున్నారు. దానిలోకి కాంక్రీటు వేయడానికి ట్రెమీ పైప్ కాంక్రీటింగ్ అన్న విధానాన్ని అనుసరిస్తున్నారు. ఒక గొట్టాన్ని భూమి లోపలివరకు పంపిస్తున్నారు. పైన గరాటు వంటి పరికరం ద్వారా కాంక్రీటు పంపిస్తున్నారు.
- ఒక చోట అవసరాన్ని బట్టి పక్కపక్కనే రెండు నుంచి నాలుగు పైల్స్ వేస్తున్నారు. తర్వాత వాటికి పైల్ కేపింగ్ చేస్తున్నారు. ఒక ప్రాంతంలో వేసిన మూడు నాలుగు పైల్స్‌ని కలుపుతూ దానిపై నిర్మించే పటిష్ఠ మైన సిమెంట్ దిమ్మనే పైల్ క్యాప్ అంటారు. పైల్ క్యాప్ ఎత్తు ఆరు అడుగుల వారకు ఉంటోంది. ఈ పైల్ క్యాప్‌పై నిలుపు స్తంభం (కాలమ్) నిర్మిస్తున్నారు. సగటున రోజుకి 50 పైల్స్ నిర్మాణం పూర్తవుతోంది.
- భూమి లోపలి వరకూ తవ్వడానికి భారీ హైడ్రాలిక్ డ్రిల్లింగ్ మెషీన్లు వాడుతున్నారు. 50 మీటర్ల లోతు, 2500 మి.మీ చుట్టుకొలతగల రంధ్రాలు చేయగల సామర్థ్యం ఈ రిగ్గులకు ఉంది. 35 టన్నుల సామర్థ్యం గల క్రేన్లు వినిమోగాస్తున్నారు.
- ఇంత వరకూ ఎల్ అండ్ టీ సంస్థ సుమారు 300, షాపూర్‌జీ సంస్థ 260 వరకూ పైల్స్ నిర్మాణం పూర్తి చేసింది. ఈ నెలాఖరుకు మొత్తం పైల్స్ వేయడం పూర్తి చేయాలన్నది లక్ష్యం.
- పైల్ క్యాప్స్ వేయడం పూర్తయ్యాక వాటాపై నిలుపు స్తంభాలు (కాలమ్స్) నిర్మిస్తారు. ఆ తర్వాత ప్లింత్ బీమ్స్ వేసి, గ్రౌండ్ ఫ్లోర్ కోసం శ్లాబ్ వేస్తారు.
- 3.2 మీటర్ల ఎత్తులో గ్రౌండ్ ఫ్లోర్ శ్లాబ్ ,ఆ తర్వాత 3.2 మీటర్ల ఎత్తులో మొదటి అంతస్తు శ్లాబ్ వేస్తారు. ఇక్కడ వేసే స్తంభాలను (బీమ్స్) ముందే సిద్ధం చేసి, ఇక్కడికి తీసుకువచ్చి అమర్చనున్నారు.
- తాత్కాలిక సచివాలయ నిర్మాణ పనుల్లో కార్మికులు మొదలుకుని, ఇంజనీర్ల వరకు సుమారు 900 నుంచి 1000 మంది పనిచేస్తున్నారు. వీరి కోసం ఆ ప్రాంగణానికి సమీపంలోనే తాత్కాలిక వసతి ఏర్పాటు చేశారు.
- వేగంగా పనులు పూర్తి చేయాల్సి ఉండటంతో రాత్రి పగలు అన్న తేడా లేకుండా షిఫ్టుల్లో పని చేస్తున్నారు.
- తాత్కాలిక సచివాలయానికి ఫిబ్రవరి 17న భూమి పూజ జరిగింది. గుత్తేదారులకు ఫిబ్రవరి 20న స్థలం అప్పగించారు. అదే నెల 24 నుంచి పనులు మొదలయ్యాయి. మార్చి నెలాఖరకు పునాదుల నిర్మాణం పూర్తి చేయాలని, మే 15కి మొదటి అంతస్తు శ్లాబ్ మే నెలాఖరుకి రెండో అంతస్తు శ్లాబ్ నిర్మాణం పూర్తి చేయాలన్నది లక్ష్యం.
- తాత్కాలిక సచివాలయంలో ఒక్కో అంతస్తులో లక్ష చదరపు అడుగుల నిర్మిత ప్రాంతం వస్తుంది. ఒక్కో ఉద్యోగికి సగటున 70 చ. అడుగులు అవసరమవుతుందని అంచనా.

## ఆమె

# నలుపే అందం...





దక్షిణ భారతీయుల చర్మం ముదురు గోధుమ రంగుగా ఉంటుంది. దీంతో వారి కనుముక్కు తీరు ఎంత బాగున్నప్పటికీ అయ్యో కొంచెం తెల్లగా ఉంటే ఇంకా బావుండేదానివి, బావుండేవాడు లాంటి పదాలు మనం తరచూ వింటూంటాం... అయితే ఈనెల 8న జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టెక్సాస్ యూనివర్సిటీ అన్‌ఫెయిర్ అండ్ లవ్లీ అనే కేంపయిన్ ప్రారంభించింది. నిజానికి వేదాలు, పురాణాల్లో ముదురుగోదుమ రంగు అందానికి ఆకర్షణకు పేరని ఉంటుంది. మధ్య ఆసియా నుంచి ఆర్యులు ఎప్పుడైతే ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారో అప్పటి నుంచే ఈ రంగుబేధాలు బయటపడ్డాయి. రంగుతక్కువగా ఉన్నవారికి ఉద్యోగాలు, ప్రమోషన్లు తక్కువగా ఉంటాయి. పెళ్లి సంబంధాల్లో అయితే ముందు అడిగే ప్రశ్న పిల్ల తెల్లగా ఉంటుందా. అని అది తరతరాలుగా నరనారాల్లో జీర్ణించుకు పోయిన ఒక బలహీనత మాత్రమే...నలుపును తెలుపు చేస్తామని, ఆత్మన్యూన్యతకు గురికావద్దని తెల్లగా అయ్యేందుకు అందమైన ప్రోడక్టులు కోట్ల లక్షల టన్నులు టర్నోవర్ బిజినెస్ చేస్తున్నాయి. తెలుపుదనమే మిన్న అనే నినాదాన్ని తోసి పుచ్చిన స్థానిక యువతులు దేశంలో ఎక్కువ మంది నలుపు వారే ఉంటారన్నారు. ఫేస్‌బుక్‌లో ఒక అమ్మాయి తన అనుభవాన్ని పంచుకుంటూ నల్లపిల్లగా నేను వివక్షకు గురయ్యాను. నేను నా రంగు శాపంఅనుకున్నాను. దీంతో 10 ఏళు నల్లగా ఉన్నానని కృంగి పోయాను. చర్మంరంగుతోకాదు మనం బ్రతికేది, మనం ఆత్మవిశ్వాసం మనలను ముందుకు నడుపుతుందని పోస్టు చేశా దీనికి చాలా స్పందన వచ్చిందని ఆమె తెలిపారు. చూడడానికి బాగుండటం అంటే తెల్లగా ఉండటమే అనుకుంటారు ఇక్కడి వారని అంటారు మిస్ అమెరికా నీనా దావులూరి. నాముఖం మీద నల్లగా ఉందని నేను ఎనిమిదేళ్ల వయస్సులో స్కిన్ స్పెషలిస్టును కలిసాను. నల్లగా ఉంటమే ఆరోగ్యం దానికి చింతించనవసరం లేదన్నారు. అప్పటినుంచి నేను నా లక్ష్యాలను చ్ఛేదించుకుంటే ముందుకెళ్లాను, ఎప్పుడూ నా చర్మం రంగు పట్టించుకోలేదంటారు. రంగుకల చర్మాన్ని కలిగి ఉండటం గురించి నేనెప్పుడూ పట్టించుకోలేదు. నిజానికి నల్లగా ఉండటమే ఆరోగ్యానికి, ఆనందానికి గుర్తంటారు. నలుపు నాణ్యతకు గుర్తు...

# పుచ్చకాయతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు



వేసవికాలం వస్తోందంటే చాలు ప్రపంచంలో అందరికీ ముందుగా గుర్తుకొచ్చేది పుచ్చకాయ. దీన్ని ఖర్బూజ అని కూడా పిలుస్తారు. ఈ కాయ నిండా నీరే ఉంటుంది కాబట్టి ఇంగ్లీష్‌లో దీనికి వాటర్ మెలోన్ అనే పేరు స్థిరపడింది. ఎండలో దాహార్తిని తీర్చుకోవాలంటే మొదటి ప్రాధాన్యం ఇచ్చేది ఎర్రని పుచ్చకాయలకే. ఇది పుచ్చకాయలు విరివిగా దొరికే కాలం. మృదువుగా, తీయగా, రసపూరితమైన పుచ్చకాయ ఈ వేసవికి చాలా ఉపయోగకరమైనది. అన్ని సీజన్లలోనూ ఇవి దొరుకుతున్నా ఈ కాలంలో లభ్యమయ్యే వాటికి నాణ్యత, రుచీ ఎక్కువ. పుచ్చకాయల ద్వారా సహజ సిద్ధమైన యాంటీ ఆక్సిడెంట్‌లు మనకు లభిస్తాయి. ఎండలో దాహార్తిని తీర్చుకోవాలంటే మొదట ప్రాధాన్యం ఇచ్చేది ఎర్రని పుచ్చకాయలకే. అన్ని సీజన్లలోనూ ఇవి దొరుకుతున్నా, వేసవిలో లభ్యమయ్యే వాటికి నాణ్యత, రుచీ ఎక్కువ. బి.విటమిన్లు, పొటాషియం పుష్కలంగా ఉండే పుచ్చకాయ నుంచి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా అందుతాయి. తక్కువ కెలోరీలు, ఎక్కువ పోషకాలు ఉంటాయి. పుచ్చకాయ జూస్ తాగేందుకు అనువైన పానీయం. ఎందుకంటే, అందులో 92 శాతం నీరు ఉంటుంది, పైగా కొలెస్ట్రాల్ లాంటివి అందులో ఉండవు. అది వెంటనే తన ప్రభావాన్ని చూపిస్తుంది.




**సూపర్ బెన్ఫిట్స్.....**
**పుచ్చకాయ జ్యూస్‌కి, చిటికెడు పెప్పర్ కలిపి తీసుకోండి..**

మీరు నమ్మినా నమ్మకపో యినా ఇది నిజం. పుచ్చకాయలో కొన్ని యాంటీ ఆక్సి డెంట్లు నిండి ఉన్నాయి. మృదువు గా, తీయగా, రసపూ రితమైన పుచ్చకాయ వేసవికి చాలా ఉప యోగకరమైనది. వాటిని తిటే దాహం తీరిపోతుంది. అందులో సందేహం లేదు. కొవ్వు పదార్థాలు అత్యంత తక్కువగానూ, పీచు పదార్థాలు అధికంగాను ఉండే ఈ పండు బరువు తగ్గాలనుకునే వారికి వరం లాంటింది.



# ఏపీ రెవెన్యూ లోటులో ప్రతి పైసా ఇస్తున్నాం : జైట్లీ



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ రెవెన్యూ లోటులో ప్రతి పైసా చెల్లిస్తున్నామని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశంపై రాజ్యసభలో జరిగిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడారు. విభజన చట్టంలో పేర్కొన్న ప్రతి ఒక్క అంశాన్నీ తప్పనిసరిగా తాము నెరవేరుస్తామని, అందుకు కేంద్రం కట్టుబడి ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు పూర్తిగా న్యాయం చేస్తామని, చట్టంలో ఉన్న అంశాలన్నింటినీ నెరవేరుస్తామన్నారు. రెవెన్యూ లోటుకు సంబంధించి గత ఏడాది ప్రతి రూపాయి ఇచ్చామని, ఇప్పుడు కూడా సరిపడా డబ్బులు ఇచ్చామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తరుపున వివిధ సంస్థలకు ఇప్పటికే శంకుస్థాపనలు జరిగాయని గుర్తు చేశారు.

ఐఐటీలు, ఐఐఎంలు... ఇలా అన్నింటి విషయాలను ఆయన ప్రస్తావించారు. వీటికి సరిపడా నిధులను కూడా కేటాయించామని చెప్పారు. గత ఏడాది రెండు రకాల పన్ను రాయితీల ఇచ్చినట్లు తెలిపారు. తెలంగాణకు సంబంధించి కూడా కొన్ని రాయితీలు ఇచ్చామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గత ఏడాది మరికొన్ని నిధులు ఇచ్చామని తెలిపారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా పోలవరం ప్రాజెక్టుపై మరింత స్పష్టత ఇచ్చామని జైట్లీ అన్నారు. నాబార్డు కింద నిధులను ఈ ప్రాజెక్టుకు కేటాయిస్తామన్నారు.

## ఏపి హోదాకు మద్దతు

**- నితీష్‌కుమార్**



**పాట్నా :** ఏపికి ప్రత్యేక హోదా ఇవ్వాలన్న డిమాండ్‌కు మద్దతు ఇస్తామని బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తెలిపారు. ఏపీకి ప్రత్యేక హోదా వస్తే బీహార్‌కు కూడా లభిస్తుందన్నారు. పార్లమెంటులో ఏపీకి ప్రత్యేక హోదా గురించి లేవనెత్తుతామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో పాత ప్రభుత్వ నిర్ణయాన్ని కొత్త ప్రభుత్వం గౌరవించాలని జేడీయూ నేత శరద్ యాదవ్ తెలిపారు. పార్లమెంటులో ఏపీకి ప్రత్యేక హోదా అంశానికి మద్దతిస్తామని కేంద్ర మాజీ మంత్రి, ఎన్‌సీపీ అధ్యక్షుడు శరద్ పవార్ అన్నారు.

## భారతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రశంసలు



డోనాల్డ్ ట్రంప్

**వాషింగ్‌టన్ :** వాషింగ్టన్ భారతీయ విద్యార్థులకు అనుకూలంగా అమెరికా అధ్యక్ష రేసులో ఉన్న రిపబ్లికన్ అభ్యర్థి డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. అమెరికా విద్యాసంస్థల్లో విద్యనభ్యసిస్తున్న భారతీయ విద్యార్థులను వెనక్కి పంపించాల్సిన అవసరం లేదని అన్నారు. అలాంటి తెలివైన పిల్లలను అమెరికాలోనే ఉంచాలని అన్నారు. దీంతో తొలిసారి ఇమ్మిగ్రేషన్ విధానానికి పరోక్షంగా ఆయన మద్ధతును ప్రకటించినట్లయింది. ఓ టీవీ చానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన సందర్భంగా ట్రంప్ మాట్లాడారు.' మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా... వారు ఫీజులు చెల్లిస్తున్నారు. కాబట్టి మనం ఎంతోమందికి విద్యావంతులుగా తయారు చేస్తున్నాం. వారిలో చాలామంది తెలివైనవారు ఉన్నారు. మనకు అలాంటి వారే కావాలి. అమెరికాలో ఉండిపోవాలని చాలా మంది కోరుకుంటారు. అలాగని వారు నేరుగా అమెరికాకు రావొద్దు. హార్వార్డ్‌కు వెళ్లాలి. క్లాస్ రూంలో కూర్చొని చదువు నేర్చుకోవాలి. ఇండియన్స్ అయితే తిరిగి ఇండియాకు వెళ్లి కంపెనీలు పెట్టుకొని ఉద్యోగాలు సృష్టించాలి' అని ట్రంప్ అన్నారు. ఎంతోమంది ఏళ్ల తరబడి ఇక్కడ చదువుకుంటున్నారని, వారందరినీ బయటకు పంపించొద్దనేది తన ఉద్దేశం అని చెప్పారు. ఇమ్మిగ్రేషన్ విధానంపై గతంలో వ్యతిరేక భావాన్ని ప్రకటించి ట్రంప్ పలు విమర్శలకు గురైన విషయం తెలిసిందే.

## విక్స్ యాక్షన్ 500 ఎక్స్‌ట్రాపై నిషేధం



**ముంబై :** భారత్‌లో విక్స్ యాక్షన్ 500 ఎక్స్‌ట్రా తయారీ, విక్రయాలను నిలిపివేసినట్లు అమెరికా కన్జూమర్ హెల్త్ సంస్థ ప్రోక్టర్ అండ్ గ్యాంబుల్(పీ అండ్ జీ) మంగళవారం ప్రకటించింది. ఆరోగ్యానికి హాని చేసేలా ఉందంటూ రెగ్యులేటర్స్ నిషేధం విధించడంతో సంస్థ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. చికిత్సాపరంగా విక్స్ యాక్షన్ 500 ఎక్స్‌ట్రా ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని ప్రభుత్వం నియమించిన నిపుణుల బృందం వెల్లడించింది. దీంతో ఈ మందుపై నిషేదం విధిస్తూ... పీ అండ్ సీ సంస్థకు ఆరోగ్యశాఖ నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు మెడిసిన్ విక్రయాలతో పాటు తయారీని నిలిపివేస్తున్నట్లు సంస్థ తెలిపింది. మరోసారి దీనిపై పరిశోధన అనంతరం పునరుద్దరిస్తామని సంస్థ పేర్కొంది.

# తూర్పు 'దేశం' పీఠం ఎవరి పరం ?

- కాపుసామాజిక వర్గానికే ప్రాధాన్యత
- తెరపైకి ముగ్గురు నేతల పేర్లు
- హల్‌చల్ చేస్తున్న ఊహాగానాలు

**రాజధానిప్రతినిధి- కాకినాడ :** చెట్టు ఎంత ఎత్తుకు ఎదిగినా దాని మూలాలైన దానివేళ్ళు భూమిలోకే ఇంకి ఉంటాయి. అలాగే తాను రాజకీయాల్లో ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే విలక్షణ నేత తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పర్వత శ్రీసత్యనారాయణమూర్తి. ఆయన హఠాన్మరణం పార్టీకి, జిల్లా ప్రజానికానికి తీరని లోటు. ఆలోటును భర్తీ చేసే సరికొత్త నాయకత్వం కోసం జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఆసక్తి కరంగా ఎదురుచూస్తున్నారు. జిల్లా దేశం అధ్యక్ష గిరి ఎవరిని వరించనుంది? రాష్ట్ర పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఈ సింహాసనాన్ని ఎవరికి బహుకరిస్తారనే ఊహగానాలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా హల్‌చల్ చేస్తున్నాయి. జిల్లాకు సంబందించినంత వరకు ప్రజానీకంలో ఈ పీఠం ఎవరిని వరించనుదనే అంశంపై తీవ్ర ఉత్కంట, ఆసక్తి నెలకొంది. రాష్ట్రపార్టీ నిర్ణయం వెలువడే ముందే జిల్లా ప్రజానీకం మాత్రం ఒకస్పష్టమైన అవగాహనకొచ్చింది. అదేమిటంటే జిల్లా దేశం పార్టీ అధ్యక్ష పదవి మునుపు నుంచి కాపు సామాజికవర్గ నేతలనే వరించింది. అంతేకాకుండా జిల్లాలో పార్టీలకతీతంగా ముఖ్యనేతగా ఉన్న మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కాపులను, ఒంటరి, బలిజ, తెలగ సామాజిక వర్గాలను బిసిల్లో చేర్చాలంటూ ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నారు. ఈ రెండు అంశాలను దృష్టిలో ఉంచుకుని 'దేశం' అధ్యక్ష పీఠం కాపు సామాజిక వర్గానికే దక్కుతుందనేది స్పష్టంగా అర్థమవుతోంది. అయితే పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కాపులకు ఈ పీఠాన్ని కట్టపెట్టే సంప్రదాయాన్ని తోసిరాజని వేరొక సామాజిక వర్గానికి కట్టబెట్టే అవకాశం కూడా లేకపోలేదు. ఊహగానాల నేపథ్యంలో జిల్లాలో ముగ్గురు ముఖ్యనేతలు పేర్లు వినపడుతున్నాయి. వీరిలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జిల్లా పరిషత్ చైర్మన్ పోటీలో చివరివరకు పోరాడి భంగపడిన పేరాబత్తుల రాజశేఖర్ ప్రముఖంగా ఉన్నారు. వీరంతా కాపుసామాజిక వర్గానికి చెందినవారే కావడం ప్రాధాన్యతను సంతరించుకున్నారు. అయితే జిల్లాతో అనుబంధం పెనవేసుకున్న ప్రజానాయకుడు, సత్సంబందాలు కలిగి పార్టీని బలోపేతం చేయడం ద్వారా వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేసే సమర్ధునికి, పార్టీ, ప్రభుత్వ సంక్షేమ కార్యకలాపాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజలను పార్టీవైపు మొగ్గుచూపేలా చేసి పార్టీ విజయానికి అంకితమయ్యే నాయకునికి మాత్రమే ఈ పీఠం వరించనుందనేది జగమెరిగిన సత్యం. ఈ బాణిలో చూస్తే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన సీనియర్ 'దేశం' నాయకులు బండారు సత్యానందరావు గతంలో ఈపదవిని ఆశించినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. కారణాలు ఏవైతేనేం అప్పట్లో ఆయనకు ఆ పదవి దక్కలేదు. అనంతర పరిణామాల నేపథ్యంలో ఆ పదవి మెట్టప్రాంతం నుండి ప్రత్తిపాడు నియోజకవర్గ నేతగా ఎదిగిన పర్వత శ్రీసత్యనారాయణమూర్తిని వరించింది. ఇప్పుడు ఆయన కాలం చేయడంతో ఆయనస్థానంలో బండారును, నియమించే అవకాశాలు మెండుగా ఉన్నట్టు ఇటు ప్రజలు, అటు నాయకులు కూడా భావిస్తున్నారు. మరో నేత చిక్కాల రామచంద్రరావు పేరు కూడా పరిశీలిస్తున్నట్లు భోగట్టా. ఈయన పర్వత శ్రీసత్యనారాయణ మూర్తి లాగానే సౌమ్యుడు, మృదుస్వభావి, జిల్లా ప్రజానీకాన్ని అంతటిని కలుపుకునిపోయే స్వభావం కల నేతగా పేరుండటంతో ఈయనకు కూడా 'దేశం' అధ్యక్షపీఠం దక్కే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే మరోవైపు గత జిల్లా పరిషత్ చైర్మన్ పదవి రేసులో పోటీలో నిలబడిన పైరాబత్తుల రాజశేఖర్ పేరు కూడా వినబడుతోంది. ఈయన యువనేత కావడం, జిల్లా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండటం వలన అటు యువతను, ఇటు సీనియర్లను కలుపుకుని ఆ పదవిలో రాణించే అవకాశం ఉందని కూడా మరో అభిప్రాయంగా జిల్లాలో వినబడుతోంది.

నాడు జిల్లా పరిషత్ చైర్మన్ పదవి దక్కనందున ఇప్పుడైనా ఆయనకు జిల్లా పార్టీ అధ్యక్షపదవిని కట్టబెట్టి సముచిత గౌరవాన్ని ఇవ్వాలని ఆయన అనుచరులు పట్టుబడుతున్నట్లు వినికిడి. ఈ ముగ్గురులో ఎవరికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షపదవి దక్కుతుందో అని ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఏదిఏమైనప్పటకీ జిల్లాలో బలమైన సామాజికవర్గానికి చెందిన నేతకే పదవి దక్కే అవకాశాలు మెండుగా కనపడుతున్నాయి. జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ శక్తివతంగా, క్రియాశీలకంగా, చతురతతో, చైతన్యవంతంగా పనిచేసి పార్టీకి గుర్తింపుతెచ్చే నేతలనే బాబు నియమించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. సరైన నేతను నియమించడం ద్వారా జిల్లాలో జరుగుతున్న ప్రచారానికి, ఊహగానాలకు తెరదించుతూ జిల్లా దేశం కార్యకర్తలను మనోధైర్యాన్ని, నైతిక అండను అందించేందుకు వీలైనంత త్వరగా సమర్ధునికి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షపదవిని కట్టబెట్టే బాధ్యత రాష్ట్ర పార్టీ అధినాయకత్వంపైనే ఉంది. అయితే జరగనున్న పరిణామాలు, జిల్లా అధ్యక్ష కిరీటం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే !

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ ప్రచారం

**రాజధాని, ప్రతినిధి- పార్వతీపురం :** విజయనగరం జిల్లా పార్వతీపురం పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలంటూ మంగళవారం విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలో వీధి వీధి తిరుగుతూ ప్లాస్టిక్ వాడొద్దు అంటూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో సాయిరాం, గాయత్రి డిగ్రీ కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో పాటు అనాథాశ్రమం నిర్వాహకురాలు పద్మజ, ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## 11 యుద్ధ విమానాలతో బాంబుల వర్షం



**టర్కీ :** ఇస్తాంబుల్ ఉగ్రవాదులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఒకేసారి టర్కీకి చెందిన 11 యుద్ధ విమానాలు బాంబుల వర్షం కురిపించడంతో 45 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. మరికొందరు తీవ్ర గాయాలతో తప్పించుకున్నారు. ఈ విషయాన్ని టర్కీ సైనికాధికారులు చెప్పారు. పదకొండు ఎఫ్-16, ఎఫ్-4 జెట్ యుద్ధ విమానాలతో ఉత్తర ఇరాక్ సరిహద్దులోని కాందిల్ పర్వత ప్రాంతంలో ఉన్న కుర్దిస్తాన్ వర్కర్స్ పార్టీ (పీకేకే) ఉగ్రవాద స్థావరాలపై మూకుమ్మడిగా దాడి చేశామని టర్కీ సైన్యం తెలిపింది. దీంతోపాటు రెండు భారీ ఆయుధాల నిల్వ స్థావరాలపై కూడా దాడి చేసినట్లు చెప్పారు. ఈ దాడిలో పలు బాంబులు, రెండు రాకెట్ లాంచింగ్ స్టేషన్లు ధ్వంసం అయ్యాయని వారు వెల్లడించారు.

## రైలు ప్రయాణికులకు.. మురిపించే దుప్పట్లు

**రాజధాని ప్రతినిధి :** రైలు బోగీల్లో ఇంటీరియల్ డెకరేషన్ రంగురంగుల బెడ్ రోల్స్ తలగడలు, దుప్పట్లు, ప్రయాణీకుల మనసులకు ఆహ్లాదాన్ని పంచడంలో ఇవన్నీ ఒకదానికొకటి పోటీ...ఇవన్నీ భారతదేశంలోనేనా అని అనుకోవద్దు ...భారతీయ రైల్వేలు కొత్త దారుల్లో దూసుకుపోయేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రయాణికులకు రాజభోగాలు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అందులో భాగంగా తేలికపాటి పరిశుభ్రమైన దుప్పట్లును అందించాలని, వాడిన ప్రతిసారీ ఉతకాలని నిర్ణయించింది. రైల్వే మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు మాట్లాడితూ నిఫ్ట్ రూపొందించిన ఎక్కువ కాలం మన్నిక ఉండే నాణ్యమైనా దుప్పట్లును సేకరిస్తున్నా మన్నారు. మొదట్లో కొన్ని ప్రీమియర్ రైళ్లలో ఈ దుప్పట్లును ప్రయాణీకులకు అందజేస్తామని, అనంతరం మరి కొన్ని రైళ్లకు విస్తరిస్తామని వివరించారు. ఉన్ని, నూలు కలిపిన దుప్పట్లును నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ రూపొందించింది. ప్రతిరోజు ఉతికినా ఇవి ఎక్కువ కాలం మన్నుతాయని చెబుతున్నారు. అంతేకాకుండా ఆకర్షణీమైన రంగుల్లో ఈ దుప్పట్లు ప్రయాణీకులను అలరించబోతున్నాయట. బెడ్‌రోల్స్, దుప్పట్లను ప్రతిరోజు ఉతికేందుకు వీలుగా అత్యాధునిక మెకనైజ్ లాండ్రీలను చాలా రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభమైనట్లు రైల్వే మంత్రిత్వశాఖ అధికారి ఒకరు తెలిపారు. పూర్తిగా తెల్లని దుప్పట్లకు బదులు రంగు రంగుల దుప్పట్లు కావాలని ప్రయాణీకులు కోరుతున్నారు. కర్టెన్లు, దుప్పట్లు రంగులకు అనుగుణంగా బోగీలను అధునికీకరిస్తామన్నారు. రైల్వే టిక్కెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నపుడే ఈ బెడ్‌రోల్స్‌ను బుక్ చేసుకోవాడానికి కూడా ఇటీవలే అవకాశం కల్పించారు.

## ఈ నెల 21న ఛలో విజయవాడ

**రాజధాని ప్రతినిధి (సత్తెనపల్లి) :**కౌలు రైతులు సమ్యసల పరిష్కారానికి ఈనెల 12క జరిగే చలో విజయవాడ బహిరంగ సభకు కౌలు రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బట్లా రామకృష్ణ పిలుపునిచ్చారు. స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన కౌలు రైతు సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కౌలు రైతులు డిమాండ్ల సాధనకు కౌలు రైతులంతా ఈ నెల 21న విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో నిర్వహించే బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డివిజన్ నాయకులు తొరటి అమరలింగేశ్వరరావు, జి.పిచ్చారావు ఎం.వెంగళ్ళరెడ్డి, జి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయం అందించండి

**రాష్ట్రపతి**

**రాజధాని ప్రతినిధి :** కోర్టుల్లో పెద్ద ఎత్తున కేసుకు పేరుకుపోవడంపై రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. అందరినీ అందుబాటులో, సకాలంలో న్యాయం అందాలనే ప్రజల ఆకాంక్షను న్యాయ వ్యవస్థ ఇంకా చేరుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. అలహాబాద్ హైకోర్టు 150వ వార్షికోత్సవ ఉత్సవాలను రాష్ట్రపతి ప్రారంభించారు. న్యాయం అనేదానికి అర్థం తెలిసేలా అది అందరికీ సత్వరం అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు.

'పెండింగ్ కేసులు ఎక్కువవడంతో మన కోర్టులపై భారం అధికమైంది. దేశవ్యాప్తంగా వివిధ కోర్టుల ద్వారా మూడు కోట్ల కేసులకు పైగా పేరుకుపోయాయి. వీటిలో 24హైకోర్టులలో 38.5లక్షల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టు పెండింగ్ కేసులు 2014లో 41.5 లక్షలకు పాక్షికంగా తగ్గాయి. అయితే ఈ విషయంలో మనం ఇంకా చాలా దూరంలోఉన్నాం' అని రాష్ట్రపతి అన్నారు.

న్యాయం ఆలస్యం అవడం అంటే న్యాయాన్ని నిరాకరించినట్టేనని ప్రణబ్ గుర్తు చేశారు. న్యాయ వ్యవస్థను సజీవంగా నిలిపేలా పభుత్వాలు, న్యాయమూర్తులు చేయి,చేయి కలిపి పనిచేయాలని కోరారు. సకాలంలో న్యాయం అందేలాచేయడంలో అన్ని స్థాయిలో కోర్టులు, న్యాయమూర్తులు, న్యాయ అధికారులు పెరగడం తొలి అడుగు అని చెప్పారు. ఈ అంశాన్ని ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ సంయుక్తంగా చేపట్టాలని అన్నారు. జిల్లా కోర్టులు, సబార్డినేట్ న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మంజూరైన పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని, తద్వారా న్యాయవ్యవస్థలోఉద్యోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. సకాలంలో న్యాయం అందడానికి ఇది అవశ్యమన్నారు. ప్రజాస్వామ్యానికి ఉన్న స్తంభాలలో న్యాయ వ్యవస్థ కీలకమైనదని, రాజ్యాంగానికి భాష్యం చెప్పడంలో కీలక పాత్ర పోషిస్తున్నదని రాష్ట్రపతి అన్నారు. చట్ట వ్యతిరేక వ్యవహారాలకు వేగంగా, ప్రభావవంతంగా చెక్‌పెట్టడం ద్వారా సామాజిక క్రమాన్ని కాపాడుతున్నదని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి దేశ ప్రజాస్వామ్య చక్రాన్ని బలోపేతం చేయడంలో, చట్టబద్ధంగా కొనసాగడంలో న్యాయవ్యవస్థ ముఖ్య భూమిక పోషిస్తున్నదన్నారు. అవి ప్రజల హక్కులు, స్వాతంత్ర్యానికి సంరక్షకులే గాకా... ఆర్థికంగా, ఇతరత్రా బలహీనులై పౌరులకు న్యాయం నిరాకరించికుండా చూడడంలో హైకోర్టుకు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. భారత ప్రధాన న్యాయమూర్తి టీఎస్ ఠాకూర్, ఉత్తరప్రదేశ్ గవర్నర్ రామ్ నాయక్, ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్,పశ్చిమబెంగాల్ గవర్నర్ కేసరినాథ్ త్రిపాఠి, అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫా చూపు.. టీడీపీ వైపు..?!

**రాజధాని ప్రతినిధి- గుంటూరు :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గుంటూరు-1 ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా తెలుగుదేశం పార్టీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నట్లు నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ పార్టీ నుంచి 8 మంది ఎమ్మెల్యేలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారిపై అనర్హత వేటు పడకపోవడంతో మరి కొందరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు కూడా అధికార పార్టీ వైపు చూస్తున్నారు. వేటు పడకుండా చూస్తామన్న భరోసా టీడీపీ నుంచి లభిస్తున్నట్లు సమాచారం. దీంతో పార్టీ మారే ఆలోచనలో ముస్తఫా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికల సమయంలో టీడీపీలో చేరి నరసరావు పేట ఎంపీగా గెలిచిన రాయపాటి సాంబశివరావును ఎమ్మెల్యే ముస్తఫా ఇటీవల కలుసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ సమయంలోనే ముస్తఫా పార్టీ మారతారన్న ప్రచారం జరిగింది. గతంలో అనేక సంవత్సరాలు తాడికొండ సర్పంచ్‌గా పనిచేసిన ముస్తఫా రాజకీయాల్లో రాయపాటి గురువుగా భావిస్తారని చెబుతుంటారు. ఆయన సలహాతోనే మాజీ ఎమ్మెల్యే డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలుగుదేశం పార్టీలోకి వెళ్లి నామినేటెడ్ పదవిని సాధించుకున్నారు. అలాగే ముస్తఫా కూడా టీడీపీలోకి వెళితే ముఖ్యమంత్రితో మాట్లాడి మైనారిటీ శాఖ మంత్రి పదవి ఇప్పిస్తామని ఆ పార్టీ వర్గాలు ఆయనకు ఆశ చూపుతున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో సైతం ముస్తఫా అధికార పక్షాన్ని ఏ విషయంలోనూ ప్రశ్నించకపోవడం కూడా ఆయన వైఖరిలో మార్పును తెలియజేస్తున్నట్లు ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికే వైఎస్సార్ సీపీ నుంచి జలీల్‌ఖాన్, మరికొందరి బాటలో ముస్తఫా నడుస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# అమరావతిలో కింగ్ కాలేజీ హాస్పటల్

- చంద్రబాబు ప్రకటన
- జూన్ మొదటి వారంలో శంకుస్థాపన
- దేశంలో ఆస్పత్రి పరికారల తయారీ
- ప్రవాస భారతీయులతో సీఎం భేటీ

**రాజధాని ప్రతినిధి :** నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో బ్రిటన్‌కు చెందిన కింగ్ కాలేజ్ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియజేశారు. లండన్ పర్యటన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ వెయ్యి పడకల ప్రపంచస్థాయి వైద్యశాలకు అమరావతిలో జూన్ మొదటి వారంలో శంకుస్థాపన చేస్తామని ఆయన తెలిపారు. దేశంలో కింగ్‌కాలేజి హాస్పిటల్ 11 బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనుందని, అందులో ఒకటి అమరావతిలో ఏర్పాటు అవుతుందన్నారు. ఆస్పత్రులకు అవసరమైన పరికరాలను కూడా కింగ్ కాలేజీ హస్పిటల్ భారతదేశంలోనే ఉత్పత్తి చేస్తారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆప్పత్రి ఏర్పాటు చేయడమే కాక, హెల్త్ టూరిజం కూడా అభివృద్ధి పరుసామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రపంచంలో బ్రిటన్‌లోని కింగ్ కాలేజి హాస్పిటల్ అతిపెద్ద బోధన ఆస్పత్రి అని ఇందులో బోధకులుగా, కాలేయ వ్యాధులు, కాలేయ మార్పిడి, న్యూరోసైన్స్, క్యాన్సర్ వైద్య నిపుణులు ఉన్నారని వారి సేవలు మనకు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. అమరావతి ప్రాంతంలో 6387.67 ఎకరాల్లో హెల్త్ సిటీ ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించినట్టు సీఎం చెప్పారు. రాజధానిలో మెడికల్ అకాడమీ,పరిశోధన కేంద్రలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఎయిమ్స్, ఇండో -యూకే ఇన్‌స్టిట్యూల్ ఆఫ్ హెల్త్ సంస్థలు రాజధానిలో ఆస్పత్రిలో ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపించాయని ఆయన అన్నారు. లండన్‌లో అమరావతి కార్యాలయం ఏర్పాటు చేస్తున్న అంశాన్ని ఆయన గుర్తు చేశారు. బ్రిటీష్ మ్యూజియంలో ఏర్పాటు చేసిన అమరావతి గ్యాలరీని ఆయన సందర్శించారు. బ్రిటన్‌లో నివసిస్తున్న తెలుగువారిని ముఖ్యమంత్రి కలుసుకున్నారు. ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో బాలాజీ దేవాలయాలను నిర్మించాలని తలపెట్టినట్టుగా కూడా ఆయన వెల్లడించారు.

## విద్యార్థుల ఉసురు తీసిన డ్రైవర్ మద్యం మత్తు

**గొల్లపూడి వద్ద రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి**



ప్రమాదానికి గురైన బస్సు

**రాజధాని ప్రతినిధి- ఇబ్రహీంపట్నం :** విజయవాడ సమీపంలోని గొల్లపూడి వద్ద గత సోమవారం రాత్రి జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులు, ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ మృతి చెందారు. మరో 17 మంది విద్యార్థులకు తీవ్రగాయాలయ్యాయి. విద్యార్థులు, స్థానికులు తెలిపిన వివరాలు... హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలకు చెందిన 48 మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా అమలాపురం వెళ్ళారు. నాలుగు రోజుల టూర్ అనంతరం గత సోమవారం తిరిగి అమలాపురం నుంచి ధనుంజయ ట్రావెల్స్ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో గొల్లపూడి సమీపంలోని సూరయ్యపాలేనికి వచ్చేసరికి మలుపు వద్ద బస్సు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొంది. దీంతో బస్సులో ఉన్న విద్యార్థులందరూ ఒకరిపై ఒకరు పడిపోయారు. కొందరు విద్యార్థులు సీట్ల కింద ఇరుక్కుపోయారు. ఈ ఘటనతో మొత్తం ఐదుగురు మృతి చెందారు. డ్రైవర్, నలుగురు విద్యార్థుల మృతదేహాలు సీట్ల కింద చిక్కుకుపోయాయి. మరో విద్యార్థిని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. మృతిచెందిన వారిలో డ్రైవర్ కూడా ఉన్నారు. డ్రైవర్ మద్యం తాగి వాహనం నడపడంతోనే ఈ ఘటన జరిగిందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సహకారంతో క్షతగాత్రులను గొల్లపూడితోని ఆంధ్రా ఆస్పత్రికి తరలించారు.

**మృతుల వివరాలు :**మచ్చా ప్రణయ్(సరూర్ నగర్), విజయ్ తేజ (కుత్బుల్లాపూర్), ఉదయ్(కరీంనగర్), గిరి లక్ష్మణ్ (ఆదిలాబాద్), డ్రైవర్ వేముల శివయ్య. విద్యార్థులు సోమవారం మధ్యాహ్నం మంగళగిరి సమీపంలోని హాయ్‌లాండ్‌కు వెళ్లి అక్కడే భోజనాలు చేశారని సమాచారం. బస్సు డ్రైవర్‌ను వేముల వెంకట శివయ్యగా గుర్తించారు. ప్రమాదస్థలికి ప్రిన్సిపాల్ ప్రభాకర్, డీఎంఈ రమణి వచ్చి వివరాలు సేకరించారు.

# కష్టాల్లో ప్రభుత్వ బ్యాంకులు




## ప్రైవేటు బ్యాంక్ షేర్లే మేలు

## ఐసీఐసీఐ డైరెక్ట్.కామ్ సలహాలు

**న్యూఢిల్లీ :** బ్యాంకింగ్ రంగంలో ప్రస్తుత అనిశ్చితి పరిస్థితిలో మదుపర్లు ఏ షేర్లు కొనుగోలు చేయాలనే విషయంపై ఐసీఐసీఐ డైరెక్ట్.కామ్ తగిన సలహాలు ఇస్తోంది. ఈ సంక్షోభ పరిస్థితిలో ప్రభుత్వ బ్యాంకుల షేర్ల కొనుగోలు ఏమాత్రం మేలు కాదని సూచిస్తోంది. ప్రభుత్వ బ్యాంకుల్లో ఇటీవల పేరుకుపోతున్న నిరర్ధక ఆస్తులపై గందరగోళం నెలకొంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఇండస్ ఇండ్ బ్యాంక్ వంటి ప్రైవేటు బ్యాంకుల షేర్లను కొనుగోలు చేయవచ్చని ఐసీఐసీఐ. డైరెక్ట్.కామ్ సలహా ఇస్తోంది. ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, సిటీ యూనియన్ బ్యాంక్ షేర్లు కూడా కొంతవరకు సేఫ్ అని చెబుతోంది. 'ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లు చౌకగా లభించినప్పటికీ వాటిపై పెట్టుబడి పెట్టడం సరైన వ్యూహం కాదు.. ఆ బ్యాంకులు పుంజుకోవడానికి తగిన చోదకాలు (డ్రైవర్స్) కనిపించడం లేదని తమ పరిశీలనలో అర్థమైందని తెలిపింది. ఆర్థికవ్యవస్థ తిరిగి పుంజుకుంటే ప్రైవేటు బ్యాంకులు ఎక్కువగా లాభపడతాయని, అందువల్ల వాటిపై పెట్టుబడులు పెట్టవచ్చని చెబుతోంది. కొన్ని బలమైన ప్రైవేటు బ్యాంకుల్లో వాటి రిటైల్ సెగ్మెంట్లు మంచి ప్రదర్శన ఇస్తున్నాయని, తద్వారా ప్రస్తుత వాతావరణంలో లాభాలు పొందేందుకు తోడ్పడుతున్నాయని పేర్కొంది. ఆర్థిక వ్యవస్థ తిరిగి పుంజుకుంటే కొన్ని ప్రైవేటు బ్యాంకులు మంచి లాభాలు సాధిస్తాయని ఆ బ్రోకరేజ్ సంస్థ తెలిపింది. ఆర్థికంగా పుంజుకోవడానికి అనుకున్నదాని కంటే బ్యాంకింగ్ రంగం ఎక్కువ సమయం తీసుకుంటోందని, కేంద్ర బ్యాంకు (ఆర్‌బీఐ) ప్రధానంగా బ్యాంకుల బ్యాలన్స్ షీట్లను సరిచేసే అంశంపై దృష్టిపెట్టిందని పేర్కొంది. ఇంకా కొద్దికాలం బ్యాంకింగ్ రంగం ఆశించిన స్థాయిలో పుంజుకోలేకపోవచ్చని తెలిపింది. ఈ పరిస్థితుల్లో స్టాక్‌లను ఆచి తూచి ఎంపిక చేసుకోవాలని కోరింది. నిఫ్టీ సూచీ ప్రదర్శన ఆధారంగా గత కొన్ని త్రైమాసికాల్లో బ్యాంకింగ్ రంగం సరైన లాభాలు ఆర్జించలేకపోతోంది. దీంతో ఇప్పుడు మధ్యస్థ విత్త వృద్ధి (9.7 శాతం), ఆస్తుల నాణ్యత విషయంలో ఒత్తిడిని ఎదుర్కొంటోందని తెలిపారు. మొండి బకాయిల కారణంగా కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్లు ఒత్తిడికి గురవుతున్నాయి. 2015 ఆర్థిక సంవత్సరంలో 4.5 శాతం ఉండగా, 2016 ఫిబ్రవరికి అవి 6.2 శాతానికి పెరిగాయని ఐసీఐసీఐ డైరెక్ట్.కామ్ వెల్లడించింది. అసెట్ క్వాలిటీ రివ్యూ (ఏక్యూఆర్) పేరుతో ఆర్‌బీఐ ఆస్తుల నాణ్యత ఇబ్బందులను గుర్తించే ప్రయత్నం చేయడంతో అనేక బ్యాంకులు గత త్రైమాసికాల్లో నష్టాల్లోకి ఎదుర్కొంటున్నాయి. క్యాపిటల్ అడిక్వసీ రేషియో (సీఆర్ఏఆర్)లో తగ్గుదల, ఆస్తుల నాణ్యత ఇక్కట్లతో బ్యాంకింగ్ రంగం వృద్ధి మందగించింది. 2015 ఆర్థిక సంవత్సరంలో 13 శాతం వృద్ధి రేటు కనబరచగా, 2016 తొలి త్రైమాసికంలో అది 12.7 శాతానికి పడిపోవడంతో దేశంలోని బ్యాంకులకు ఆందోళన కలిగిస్తోంది. 2016-19 నాటికి ప్రభుత్వ రంగ బ్యాంకులకు 2.1 లక్షల మూలధనం అవసరమని అంచనా వేయగా, ఇందులో 1.1 లక్షల కోట్లను ప్రభుత్వ బ్యాంకుల వాటా ల విక్రయం ద్వారా మూలధన మార్కెట్ల నుంచి సేకరించారు. ఆస్తుల నాణ్యత, లాభాల పరంగా ఈ ఏడాది తొలి త్రైమాసికం దారుణంగా ఉంది.

# ఆస్ట్రేలియాకు కివీస్ ఝలక్..

## ప్రపంచ టీ 20 టోర్నీలో రెండో విజయం

**ధర్మశాల :** ప్రపంచ టీ 20 టోర్నీలో న్యూజిలాండ్ జట్టు సంచలనాలు సృష్టిస్తోంది. టోర్నీ మొదలయ్యే వరకు ఫేవరెట్‌గా భావించిన టీమిండియాను తొలిమ్యాచ్‌లో మట్టికరిపించిన కివీస్ శుక్రవారం ధర్మశాలలో జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించింది. ఆసీస్‌పై 8 పరుగుల తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించింది. గప్తిల్ (39, 27 బంతుల్లో 2 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు)తో రాణించడంతో తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ 8 వికెట్ల నష్టానికి 142 పరుగులు చేసింది. పాల్క్‌నర్ 18 పరుగులకు 2 వికెట్లు, మాక్స్‌వెల్ 18 పరుగులకు 2 వికెట్లు, వాట్సన్ 22 పరుగులకు 1 వికెట్ తీసి కట్టడి చేశారు. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' మెక్లెనగన్, శాంట్నర్‌ల ధాటికి ఆస్ట్రేలియా విలవిల్లాడింది. దీంతో 9 వికెట్ల నష్టానికి 134 పరుగులే చేయగలిగింది. ఖవాజా (38, 27 బంతుల్లో ఆరు ఫోర్లు) దుమ్ము రేపడంతో ఐదు ఓవర్లలో ఆస్ట్రేలియా వికెట్లేమీ నష్టపోకుండా 42 పరుగులు చేసి సునాయాసంగా విజయం సాధిస్తుందన్న ఆశలు కలిగించింది. అయితే ఆరో ఓవర్లో వాట్సన్ (13)ను మెక్లెనగన్ ఔట్ చేయడంతో మ్యాచ్ టర్న్ అయింది. ఆ తర్వాత వెంటవెంటనే స్మిత్ (6), ఖవాజా, వార్నర్ (6) వికెట్లు పడ్డాయి. మ్యాక్స్‌వెల్ (22, 23 బంతుల్లో రెండు ఫోర్లు), మిచెల్ మార్ష్ (24, 23 బంతుల్లో రెండు సిక్స్‌లు) దాటిగా ఆడడంతో ఆసీస్ మళ్లీ రేసులోకి వచ్చినా .. కివీస్ బౌలర్లు చివరి ఓవర్లలో అద్భుతంగా బౌలింగ్ చేసి మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు. రెండో విజయంతో గ్రూప్ 2 పాయింట్ల పట్టికలో కివీస్ అగ్రస్థానంలో ఉంది.

# వాంఖడే స్టేడియంలో పరుగుల వరద

## దక్షిణాఫ్రికాపై ఇంగ్లాండ్ విజయం

**ముంబై :** వాంఖడే స్టేడియంలో పరుగుల వరద పారింది. శుక్రవారం జరిగిన ఇంగ్లాండ్-దక్షిణాఫ్రికా మ్యాచ్ అభిమానులకు కనువిందు చేసింది. మొదట ఆమ్లా (58, 31 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్స్‌లు, డికాక్ 52, 24 బంతుల్లో ఏడు ఫోర్లు, మూడు సిక్స్‌లు, డుమిని 54 నాటౌట్, 28 బంతుల్లో మూడు ఫోర్లు, మూడు సిక్స్‌లతో అదరగొట్టడంతో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 229 పరుగులు చేసింది. ఛేదనలో 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' జో రూట్ (83, 44 బంతుల్లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్స్‌లు) జేసన్ రాయ్ (43, 16 బంతుల్లో ఐదు ఫోర్లు, మూడు సిక్స్‌లు) మరింత దాటిగా ఆడడంతో ఇంగ్లాండ్ 19.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఇంగ్లాండు 2.3 ఓవర్లలోనే 50 పరుగులు సాధించింది.

# ఉచిత ఇసుకపై విధివిధానాలు జారీ

- సరిహద్దులు దాటిస్తే జైలు
- రేవుల బాధ్యత సంయుక్త కలెక్టర్‌దే
- రోడ్డు, ర్యాంపుల నిర్వహణ పంచాయతీరాజ్‌కి

**రాజధాని ప్రతినిధి - గుంటూరు :** ఉచితంగా ఇసుక దొరుకుతుందని నిల్వలు పెట్టడమో... పల్లంగా ఉన్న భూమిని మెరక చేసుకొనేందుకో ఉపయోగిస్తే కుదరదు. అవకాశం దొరికింది కదా అని రాష్ట్ర సరిహద్దులు దాటించే ప్రయత్నం చేస్తే జైలుకెళ్లాల్సి వస్తుంది. ఉచితంగా ఇచ్చే ఇసుకను కేవలం నిర్మాణ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలి. అందుకు సరిపడా ఇసుకను మాత్రమే దగ్గరపెట్టుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానంపై గనుల శాఖ స్పష్టమైన విధివిధానాలను వెలువరించింది. పర్యావరణ సంబంధమైన అనుమతులు పొందిన రేవుల్లో మాత్రమే ఇసుక తవ్వకాలను అనుమతించాలని నిర్ణయించారు. ఇసుక రేవుల్ని గుర్తించి వాటికి అవసరమైన అనుమతులు తీసుకువచ్చే బాధ్యతను సంయుక్త కలెక్టర్లకు అప్పగించారు. ప్రతి జిల్లాలో ఏయే రేవుల్ని ఇసుక తవ్వకాలను గుర్తించి, అనుమతించింది వెబ్ సైట్ ద్వారా వెల్లడించాల్సిన బాధ్యత కూడా సంయుక్త కలెక్టర్లదే. ఇసుక రేవులకు అవసరమైన ర్యాంపులు, రోడ్లును సిద్ధం చేయడంతోపాటు వాటికి నిర్వహించాల్సి భాధ్యత పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్లకు అప్పగించారు. ఇందుకు అవసరమైన పనుల్ని ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టాలని నిర్ణయించారు. రేవుకి 500 మీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాన్ని రక్షిత ప్రాంతంగా గుర్తించి ఆ వివరాలు తెలిపే బోర్డులు కూడా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వాహనాల వివరాలు వెబ్ సైట్లో ప్రజలు తమ గృహ నిర్మాణాలకు సంబంధించిన అవసరాలకు మాత్రమే ఇసుకను తీసుకువెళ్లాల్సి ఉంటుంది. గుర్తించిన రేవుల నుంచి ఇసుకను తీసుకువెళ్లేందుకు అవసరమైన పరిస్థితుల్ని, రక్షణ చర్యల్నీ జిల్లా ఎస్పీలుగానీ, సంబంధిత ప్రాంత పోలీస్ కమిషనర్లుగానీ కల్పించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర సరిహద్దుల్ని దాటించడాన్ని తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఇసుక తవ్వకాల తీరుని పర్యవేక్షిస్తూ అక్రమ రవాణా, అక్రమ నిల్వలు, అమ్మకాల్ని అరికట్టేందుకు, చెక్‌పోస్టుల నిర్వాహణ కోసం ప్రత్యేక కార్యదళాల్ని ఏర్పాటు చేస్తారు. ఇందులో గనులు, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, జలవనరులు తదితర సంబంధిత శాఖల నుంచి అధికారులు సభ్యులుగా ఉంటారు. వీట పనితీరుని ఎప్పటికప్పుడు జిల్లా స్థాయిలో కలెక్టర్ర్లు పర్యవేక్షిస్తారు. ఇసుకను తరలించే వాహనాల వివరాలను గనుల శాఖ వెబ్ సైట్లో ఉంచాలని నిర్ణయించారు. వాల్టా చట్టం, పర్యావరణ నిబంధనలకు లోబడే తవ్వకాలు చేపట్టాల్సి ఉంటుంది. వంతెనలు, కల్వర్టులు, భూగర్భ జలాలకు సంబంధించిన కట్టడాలకు 500 మీటర్ల పరిధిలో తవ్వకూడదని గనుల శాఖ స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు, విక్రయాలు, రవాణా చేస్తే పీడీ చట్టం ప్రకారం కేసు దాఖలు చేసి రూ.లక్ష జరినామా, రెండేళ్లవరకూ జైలు శిక్ష విధిస్తారు. వాహనాలు, యంత్రాలు కూడా జప్తు చేస్తారు. ఇప్పటి వరకూ అమల్లో ఉన్న ఇసుక విధానానికి సంబంధించిన ఉత్తర్వుల్నీ, వాటి సవరణల్నీ రద్దు చేశారు. సెర్ప్ ద్వారా ఇసుక కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ముందుస్తుగా చెల్లించిన మొత్తాన్ని, వేలం కోసం కట్టిన దరావత్తులను తిరిగి చెల్లిస్తారు.

# బాల్యం నుంచే వ్యాయామం : గోపిచంద్



**రాజధాని ప్రతినిధి - విజయవాడ :** బాల్యం నుంచే వ్యాయామం అవసరం అని భారత బ్యాడ్మింటన్ జట్టు కోచ్ పుల్లెల గోపిచంద్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మార్చి 15 తేదీన జరిగిన ఫిజికల్ లిట్రసీ వర్క్‌షాప్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపీచంద్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అనంతరం శాప్ డైరెక్టర్ బండారు హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అభివృద్ధిక పటిష్టమైన ప్రణాళిక రూపొందించేందుకు కెనాడాకు చెందిన క్రీడా నిష్టాతులు, దేశంలో ఉన్న జాతీయ స్థాయి కోచ్‌లను ఆహ్వానించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడా ప్రాధాన్యతను గుర్తించి విద్యా, క్రీడలు భవిష్యత్తు తరాలను ప్రోత్సహించడం కోసం అనేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఫిజికల్ లిట్రసీ కార్యక్రమంలో భాగంగా క్రీడా నిపుణులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు.

# గ్రామస్తుల సమిష్టి కృషితో

# శ్రీపాదాలమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం



గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆలయం

**రాజధాని ప్రతినిధి, రౌతులపూడి :** రౌతులపూడి మండల బలరామపురం గ్రామంలో శ్రీ పాదాలమ్మతల్లి గుడి నిర్మాణం చేపట్టారు. అమ్మవారి కృపకు పాత్రులు కావాలనే సంకల్పంతో గ్రామస్తులు సమిష్టి కృషి చేసి రూ.17లక్షలను విరాళాలుగా సేకరించి నూతన ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించారు. శ్రీ పాదాలమ్మ తల్లిగా గ్రామ ప్రజలను ఎల్లవేళలా కాపాడుతూ ప్రజలు కోరిన కోర్కెలు తీర్చిన ఈ పురానత దేవాలయం నూతన నిర్మాణ బాధ్యతలను గ్రామ సర్పంచ్ పైల పైడిరాజు చేపడతారని గ్రామస్తులు రాజధాని ప్రతినిధికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటిపల్లి నాగేశ్వరావు, కాకి సీతారామస్వామి, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



గ్రామంలోని పాత ఆలయం

# ఉపాధి పనుల్లో అవకతవకలు

## పట్టించుకోని అధికారులు

**రాజధాని ప్రతినిధి- యు.కొత్తపల్లి, :** పనులు లేక వలస పోతున్న కూలివారికి పనులు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకాన్ని ఏర్పాటు చేశారు. అయితే అటువంటి పథకంలో అధికారుల నిర్లక్ష్యం, రాజకీయ నాయకులు చొరవతో సిబ్బంది అవకతవకలకు పాల్పడతున్నారు. స్థానికంగా ఉన్న మేట్లు, ఫీల్డు అసిస్టెంట్లు అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. జాబ్ కార్డు ఒకరికి వుంటే పని మరొకరికి కల్పిస్తున్నారు. రాజకీయ నాయకుల చొరవతో కొంత మంది పనికి రాకుండా మస్తర్లు వేయించు కుంటున్నారన్న విమర్శలు వస్తున్నాయి. కొంత మంది రాజకీయ నాయకులు గ్రామ సర్పంచ్‌లు ఉపాధి హామీ పేర్లను చెప్పి తమ ఇళ్ల వద్ద, తమకున్న ఖాళీ స్థలాల్లో తుప్పల కొట్టుకునే సొంత పనులు చేయించుకుం టున్నారు. మరికొన్ని చోట్ల ముఖ్యంగా రమణక్కపేట గ్రామంలో పని ఒకటైతే వేరే పని చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ఏ ఒక్క అధికారి పట్టించుకున్న దాఖలాలే కనిపించడం లేదు. కొమరగిరిలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి భారీ అవకతవకలు జరుగు తున్నాయి. కనీసం గ్రూపులో ఇద్దరు కూలీలు వచ్చిన గ్రూపు అంతటికి మస్తర్లు వేస్తున్నారు. మరికొంత మందికి పనికి రాకపోయిన మస్తర్లు వేయడం జరుగుతుంది. ఎవరైతే డబ్బులు ముట్టజెబుతారో వారికి మాత్రమే ఫీల్డు అసిస్టెంటు పని కల్పిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధికి సంబంధించిన మేట్లు, ఫీల్డు అసిస్టెంట్ నుంచి మామూళ్లు పుచ్చుకొని అవకతవకలకు పాల్పడుతు న్నారని కూలీలు చెబుతున్నారు. ఈ అవకతవకలను మండల స్థాయి అధికారులు సైతం ప్రోత్సాహిస్తున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జీఎస్‌టీపై కాంగ్రెస్ డిమాండ్ ఆమోదించలేం

## కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ

**న్యూఢిల్లీ :** వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) రేటుపై పరిమితి విధించాలన్న కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌ను ఆమోదించడం కష్టమని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న ఈ బిల్లు బడ్జెట్ సమావేశాల్లో రెండో సెషన్‌లో సభ ఆమోదం పొందుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందగా, రాజ్యసభ పరిశీలనలో ఉంది. అధికార ఎన్‌డీఏ కూటమికి రాజ్యసభలో తగిన మెజార్టీ లేదు. ఈ సభ కూడా బిల్లును ఆమోదిస్తే తరువాత 29 రాష్ట్రాల్లోని సగం రాష్ట్రాలు కూడా తమ ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

తద్వారా అక్టోబరు 1 నుంచి జీఎస్‌టీ అమలుచేయడానికి వీలు అవుతుంది. భారత పరోక్ష పన్నుల చరిత్రలో జీఎస్‌టీ ఒక అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణ. ఈ బిల్లు ద్వారా కేంద్ర, రాష్ట్ర లెవీల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. ఫలితంగా దేశంలోఇ 1.3 బిలియన్ ప్రజలు ఒకే పన్ను పరిధిలోకి వస్తారు.

# వధువుతో ఐటెంసాంగ్! పెళ్ళిరద్దు.

**ఆగ్రా :** ఐటెం సాంగ్ డ్యాన్స్ చేయమని బలవంతపెట్టినందుకు ఓ పెళ్ళికూతురు ఏకంగా తన పెళ్ళినే రద్దుచేసుకుంది. ఈ ఘటన ఆగ్రాలోని ఫిరోజాబాద్‌లో చోటు చేసుకుంది. పెళ్ళి జోరుమీద సాగుతుండగా పెళ్ళికొడుకు స్నేహితులు వధువరులను ఒక బాలివుడ్ ఐటమ్‌సాంగ్‌కు డ్యాన్స్ చేయమని పిలిచారు. అందుకు పెళ్ళికూతురు అంగీకరించలేదు. దీంతో ఒక్కడే డ్యాన్స్ చేసిన పెళ్ళికొడుకు తర్వాత ఆమెను మళ్ళీ జోడీ కట్టాల్సిందిగా పిలిచాడు. ఎంతవద్దని చెప్పినా వినకుండా బలవంతపెట్టాడు. అవమానం పట్టలేక ఆ అమ్మాయి దండలు విసిరిపారేసి వెళ్ళిపోయింది. ఆమె తండ్రి ధైర్యంగా కూతురి పక్షానే నిలిచి మగపెళ్ళివారిని వెళ్ళిపొమ్మన్నాడు. దీంతో పెళ్ళి రద్దుయి పోయింది. కాగా, సమాచారం అందుకున్న పోలీసులు గొడవ చేయబోయిన పెళ్ళికొడుకు సహా ఏడుగుర్ని అదుపులోకి తీసుకున్నారు.

# రైతులకు కౌలు చెక్కులు పంపిణీ

– రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన అసైన్డ్ రైతులకు

కౌలు చెక్కులు పంపిణీ చేసిన జేసీ చెరుకూరి శ్రీధర్

**రాజధాని ప్రతినిధి- గుంటూరు :** అసైన్డ్ భూముల సర్వే పూర్తి కాగానే వారిందరికీ కౌలు చెక్కులు అందిస్తామని సీఆర్‌డీఏ అదనపు కమిషనర్, గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టరు చెరుకూరి శ్రీధర్ తెలిపారు. తుళ్ళూరు మండలం తాళ్లాయపాలెం గ్రామంలో రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చి వివిధ కారణాల వల్ల ఇంతవరకు కౌలు చెక్కులు తీసుకోని 100 ఎకరాల రైతులకు జేసీ శ్రీధర్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా సమావేశంలో శ్రీధర్ రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. అసైన్డ్ భూములకు సంబంధించి సర్వే జరుగుతుందని పూర్తి కాగానే వారందరికీ కౌలు చెక్కులు పంపిణీ చేస్తామని చెప్పారు. కృష్ణానది పుష్కరాలకు సంబంధించి సీతానగరం, తాళ్లాయపాలెం అమరావతి పట్టణాల్లోని రేవులవద్ద 500 మీటర్ల పొడవునా ఘాట్‌ను నిర్మించనున్నట్లు చెప్పారు. తాళ్లాయపాలెం శ్రీశైవక్షేత్రం ప్రదేశంలో 500 మీటర్ల పొడవు ఉండే స్నానఘాట్‌ను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. భక్తుల రద్దీ ఎక్కడెక్కడ ఉంటుందనే విషయం ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎ.సుధీర్‌బాబు, రైతులు పాల్గొన్నారు.


## బిల్డర్స్‌కు ఆహ్వానం

విజయవాడ నుంచి కంచికచర్ల వెళ్ళే మార్గంలో 36 ఎకరాల స్థలం జాయింట్ డవలప్‌మెంట్ లేదా అమ్మకానికి, అల్ట్రా మోడల్‌టౌన్‌షిప్ (ఇండివిద్యువల్, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, ఫంక్షన్ హాల్స్) కట్టుకోవడానికి అనువుగా హైవే పక్కనే కలదు.

వివరాలకు నెం. 9676844442(రవి), 7680994755, 9440662699 సంప్రదించగలరు











# నావికుడు లేని నావ ప్రత్తిపాడు తెలుగుదేశం

### ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జ్ బాధ్యతలు ఎవ్వరికి దక్కేనో?

**రాజధాని ప్రతినిధి, కాకినాడ :** జిల్లాలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రత్తిపాడు నియోజకవర్గం పరిస్థితి నావికుడు లేని నావలా ఉంది. నియోజకవర్గాన్ని ముందుండి నడిపించే నాయకుడు కనుచూపు మేరలో ప్రస్తుతం కానరావడం లేదు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ అయిన పర్వత శ్రీసత్యనారాయణమూర్తి (చిట్టిబాబు) ఆదివారం మరణించారు. ఆయన మరణం నియోజకవర్గానికి తీరని లోటుగా పరిణమించింది. ఆయన లేని లోటును భర్తీ చేసేంతవరకు నియోజకవర్గం తెలుగుదేశం నావికుడు లేని నావలా ఉండే పరిస్థితి కనపడుతోంది. జిల్లాలో గల అత్యంత ప్రాధాన్యత గల నియోజకవర్గాల్లో పేరెన్నికగన్నది ప్రత్తిపాడు నియోజకవర్గం.

ఈ నియోజకవర్గానికి రాజకీయంగా పేరు, ప్రతిష్టలు సంపాదించడంలో కాపు సామాజిక వర్గానికి చెందిన పర్వత, ముద్రగడ, వరుపుల కుటుంబాలు మూలస్తంభాలుగా నిలిచాయి. నియోజక వర్గంలో అత్యంత కీలకమైన స్థానంగా శంఖవరం మండలం పేరుగాంచింది. దీనికి కారణం పర్వత కుటుంబీకుల కృషితోపాటు, రాజకీయ ఏలుబడి, పర్వత కుటుంబం నుంచి తిరుగులేని నాయకత్వమే ప్రధాన అంశంగా ప్రస్తావించవచ్చు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీకి కంచుకోటగా నిలుస్తూ వచ్చింది. పర్వత కుటుంబం నుండి తొలి నాళ్ళలో పర్వత గుర్రాజు శాసనసభ్యునిగా ఎన్నికై మంచి గుర్తింపు పొందారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ విధేయునిగా ఉంటూ పర్వత సుబ్బారావు, మరో దఫా పర్వత బాపనమ్మలు శాసనసభ్యులుగా ఎన్నికై నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలోనూ, ప్రజలతో మమేకమై తత్సంబంధాలు నెరపడంలోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదే సమయంలో వీరు చేస్తున్న అభివృద్ధికి నాడు పార్టీ అధినేత దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వద్ద తిరుగులేని మెట్ట ప్రాంత నాయకులుగా పర్వత సుబ్బారావు కీర్తినార్జించారు. మాజీ ఎమ్మెల్యేలు పర్వత సుబ్బారావు, బాపనమ్మల శాసనసభ్యులుగా ఎన్నిక కావడంలోనూ, గెలుపొందిన అనంతరం కార్యకర్తలకు అండగా నిలవడంలోనూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలోనూ సుబ్బారావు అన్నయైన పర్వత నరసింహమూర్తి ప్రథమ తనయుడు పర్వత శ్రీ సత్యనారాయణమూర్తి(చిట్టిబాబు) అత్యంత కీలకంగా వ్యవహరించి, రాజకీయ చతురత ప్రదర్శించారనేది జగమెరిగిన సత్యం. 2009లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం తరుపున టిడిపి నుంచి మాజీ ఎమ్మెల్యేలు పర్వత సుబ్బారావు, బాపనమ్మ దంపతుల రాజకీయ వారసునిగా పర్వత శ్రీసత్యనారాయణమూర్తి (చిట్టిబాబు) బరిలో నిలిచి గెలుపొందారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షానికే పరిమితమయినప్పటికి నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తలకు అండగా నిలిచి, శాసనసభ్యునిగా ప్రత్తిపాడు నియోజకవర్గం అభివృద్ధికి తన



పర్వత జానకి



పర్వత రాజబాబు (గుర్రాజు)

శాయశక్తులా చిట్టిబాబు కృషి చేశారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానుల అండదండలు పుష్కలంగా ఉండడంతో గెలుపు సునాయసమని చిట్టిబాబు భావించినప్పటికీ ఎన్నికల్లో చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలతో ఓటమి చెందారు. అయినప్పటికీ తెలుగుదేశం పార్టీకి చిట్టిబాబు చేసిన సేవలను తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్తించారు. సౌమ్యుడుగా, వివాద రహితునిగా పేరుగాంచిన చిట్టిబాబు ఓటమి పాలైనప్పటికీ ఆయన సేవలను జిల్లా ప్రజానీకానికి మరింతగా అందించేందుకు, ఓటమి పాలైన నేతకు పార్టీ పరంగా మంచి పదవిని కట్టబెట్టడం ద్వారా మంచి గుర్తింపు నిచ్చేందుకు జిల్లా పార్టీ అధ్యక్షునిగా నియమించి గౌరవప్రదమైన స్థానంలో కూర్చొండబెట్టారు. పార్టీ జిల్లా అధ్యక్షునిగా కూడా నలుగురిని కలుపుకుని పోతూ, ఎవ్వరితోనూ భేషజాలకు పోకుండా, జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, విస్తృతంగా పర్యటిస్తూ తక్కువ సమయంలోనే జిల్లాలో కీలకనేతగా గుర్తింపు పొందారు. అటువంటి సమయంలో పర్వత చిట్టిబాబు మార్చి13న అకస్మిక మరణం పొందడం రాష్ట్రంలోని టిడిపి శ్రేణులకు, జిల్లా పార్టీ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. దీనితో నియోజకవర్గంతో పాటు జిల్లాకు టిడిపికి వెన్నెముకగా నిలిచిన చిట్టిబాబు ఇక లేడు అనే విషయాన్ని జిల్లాప్రజలు జీర్ణించుకోలేకపోవుచున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రత్తిపాడు నియోజకవర్గంలో టిడిపి ఇన్‌చార్జ్‌గా పగ్గాలు చేపట్టేది ఎవ్వరనే దానిపై నియోజకవర్గంలో విస్తృత చర్చలు జరుగుతున్నాయి.

**పర్వత కుటుంబానికే బాధ్యతలు :**

ఈ నేపథ్యంలో పర్వత శ్రీసత్యనారాయణమూర్తి రాజకీయ వారసత్వం పై నియోజకవర్గంలో పలు ఊహాగానాలు చోటు చేసుకున్నాయి. చిట్టిబాబు రాజకీయ వారసునిగా ఆయన తమ్ముడైన రాజబాబుకి ఇవ్వాలనే డిమాండ్ నియోజకవర్గంలో వేదికపై వచ్చింది.

రాజబాబు అలియాస్ పర్వత గుర్రాజు చిట్టిబాబు సోదరుడుగానే కాకుండా అన్నగారి మాటను జవదాటని లక్ష్మణునిగా జిల్లాలోని అందరికీ సుపరిచితుడే. అన్న చిట్టిబాబు వలె సౌమ్యుడిగానూ, వివాద రహితుడుగానూ, మంచి వ్యక్తిగానూ గుర్తింపు పొందిన వ్యక్తి రాజబాబు. ఈయన శంఖవరం గ్రామ సర్పంచ్‌గా ఐదేళ్ళు పాటు ప్రజలకు సుపరిపాలన అందించారు. అనంతరం ఆయన కొన్నేళ్ళపాటు పదవులకు దూరంగా అన్నకు అనుచరుడుగా కొనసాగారు. అంతేకాకుండా ప్రతీ ఎన్నికల సందర్భంలోను చిట్టిబాబు తరపున పార్టీలోను, ప్రజల్లోను కీలకంగా వ్యవహరించి రాజకీయాల్ల తనకంటూ ఓ ముద్రను సొంతం చేసుకున్నారు. ఫలితంగా రాష్ట్ర పార్టీ రాజబాబు సేవలను గుర్తించిన దరిమిలా ప్రస్తుతం ఆయన నియోజకవర్గ టిడిపి సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రాజబాబు స్థానిక సంస్థల ఎన్నికల నుండి అసెంబ్లీ ఎన్నికల వరకు శంఖవరం మండలంలో ప్రత్యేక బాధ్యతలు స్వీకరించి క్రియా శీలకంగా వ్యవహరించి పార్టీ విజయానికి కృషి చేయడంతోపాటు అన్నకు తగిన తమ్ముడుగా చిట్టిబాబుకు బాసటగా నిలిచారు. ఇంతటి రాజకీయ నేపథ్యం, అనుభవం ఉన్న రాజబాబుకే పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతను అప్పగించాలని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

ఈ మేరకు తీర్మానం చేసి రాష్ట్రపార్టీకి సమర్పించనున్నట్లు సమాచారం. ఒకవేళ రాజబాబు పార్టీ ఇన్‌చార్జ్ బాధ్యతలను పార్టీ అప్పగించని పక్షంలో అందుకు ప్రత్యామ్నాయ నేతగా రాజబాబు భార్య జానకిదేవికి ఇవ్వాలని నియోజకవర్గం దేశం సూచిస్తోంది. ఆమె స్ఫురదూపి, చురుకైన యువతి కావడం, గత ఎన్నికల్లో సైతం జానకిదేవి చలాకిగా పనిచేస్తూ పార్టీని శక్తివంతంగా నడిపించేందుకు తనవంతు కృషిచేయడం ద్వారా గుర్తింపు పొందారు. జానకి తన భర్తలాగే, పిన అత్త మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మతో రాజకీయంపై తొలినాళ్ళ నుండి ఆసక్తి కనబరుస్తూ వస్తున్నారు. బాపనమ్మ పోటీ చేసిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ, తన బావగారైన చిట్టిబాబు బరిలో ఉన్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలతో మమేకమయ్యేవారు. ప్రచారంలో మంచి వాగ్ధాటితో ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు తనదైన శైలిలో వివరించి మంచి నేర్పరిగా గుర్తింపు పొందారు.

పర్వత శ్రీసత్యనారాయణమూర్తి దివంగతులు కావడంతో డీలా పడిన పార్టీ శ్రేణుల్లో మనోస్థైర్యం, నూతనోత్తేజం తెచ్చేందుకు జానకిదేవికి పార్టీ ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం సముచితం అని కార్యకర్తలు భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బాధ్యతలను చిట్టిబాబు వారసత్వాన్ని అధిష్టానం చిట్టిబాబు సోదరుడు రాజబాబుకా? లేక రాజబాబు భార్య జానకి కట్టబెడుతుందా అనే ఆసక్తి నెలకొంది. అయితే వీరి ఇరువురుని కాదని రాష్ట్రపార్టీ అధినాయకత్వం వేరొక నేతకు బాధ్యతలను అప్పగిస్తుందా అనే చర్చ జోరుగా నియోజకవర్గంలో జరుగుతోంది.


# ఘనంగా గోల్డెన్ రూల్ 30వ వార్షికోత్సవం

చిన్నారి నాట్య విన్యాసం





శాస్త్రీయ నృత్యంతో అలరిస్తున్న విద్యార్థినులు



**రాజధాని ప్రతినిధి- మందడం :** క్రమశిక్షణ, ఉన్నత విద్యాప్రమాణాలకు మారుపేరుగా నిలిచే విద్యాలయం మందడంలోని గోల్డెన్ రూల్. సంపూర్ణ ఎడ్యుకేషనల్ ఇన్సిట్యూట్ వారు నిర్వహిస్తున్న ఈ పాఠశాలను మొదటి బ్యాచ్‌గా విద్యనభ్యసించిన స్థానిక పూర్వ విద్యార్థులు ప్రస్తుతం దీని బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఆధునిక సాంకేతిక, వసతులతో ఏసీ, ఆడియో, వీడియో (ఏవీ) రూములతో మంచి లైబ్రరీ, కంప్యూటర్, సైన్సు ల్యాబోరేటరీలతో ఈ పాఠశాలను నిర్వహిస్తున్నారు. విద్యార్థులను నియంత్రించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, ఇక్కడి విద్యార్థులకు కరాటే, కుంగ్‌ఫూ లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశాన్ని కల్పిస్తున్నారు. విశాలమైన మైదానం స్పోర్ట్సు రంగంలో విద్యార్థులు తమ సత్తా చూపేందుకు వినియోగ పడుతోంది. 2013-14 విద్యాసంవత్సరంలో 4 గురు విద్యార్థులు ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రతిభా అవార్డులను అందుకున్నారు. ఈ సంస్థలో విద్యార్థులకు థాయిస్సీ నృత్యంలో ప్రతేక శిక్షణ నిస్తున్నారు. గత మూడేళ్ల నుంచి మండలంలో అత్యధిక మార్కులు సాధించి సంస్థగా గోల్డెన్‌రూల్ రికార్డు స్థాపించింది.

తుళ్లూరు మండలం రాజధానిగా రూపాంతరం చెందిన తరువాత ఈ పాఠశాలను ప్రభుత్వ ప్రోత్సాహంతో మరింత ముందుకు తీసుకెళ్లేలందుకు కృషి చేస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ పాఠశాలను విక్రయించారన్న పుకార్లను నమ్మవద్దని పాఠశాల యాజమాన్యం కోరింది.

వార్షికోత్సవాల్లో ఎల్‌కేజీ నుంచి 10 తరగతి విద్యార్థులంతా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో పాఠశాల ఆవరణంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఈఓ పి రమేష్, పూర్వ విద్యార్థి ప్రత్తిపాటి సందీప్ హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాదల త్రిపురనాథ్ మాట్లాడుతూ తాను ఇదే స్కూల్‌లో మొదటి బ్యాచ్‌లో విద్యనభ్యసించానని, ప్రస్తుతం ఈ విద్యాసంస్థకు ప్రిన్సిపాల్‌గా ఉండటం తన సుకృతంగా భావిస్తున్నానన్నారు. తమ విద్యాలయంలో విద్యార్థులకు కేవలం చదువు మాత్రమే కాకుండా, క్రీడలపై ఆసక్తిని కలిగిస్తూ వారిలో ఉన్న ప్రతిభాపాట వాలను వెలికితీసేందుకు కృషిచేస్తూ వారిని ఆల్‌రౌండర్లుగా తయారు చేస్తున్నామన్నారు.

కార్యక్రమాన్ని జాన్‌మార్క్ ప్రార్థనా గీతంతో ప్రారంభించారు. పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులు ఆహ్వాన నృత్యం చేశారు. మూడవ తరగతికి చెందిన అక్షయ్‌కుమార్, ఆనంద్, శ్రీధర్, సయ్యిద్‌ఖాన్, రాకేష్, భానుప్రకాష్, షమీంఖాన్, రాజా, చరణ్‌ల బంజారా డ్యాన్సు ఆహూతులను అలరించింది. ఆపై 5వ తరగతికి చెందిన విద్యార్థులు మయూర నృత్యంతో నెమలిని తలపించారు. విద్యార్థిని ధరణి చేసిన శివతాండవం ఎనర్జిటిక్‌గా ఉంది. థాయిచీ నృత్యాన్ని సత్యశ్రీ, అమూల్య, పావని, గాయత్రి, తన్మయి, సాయితేజ, వందన భవ్యలిఖిత ఆఫ్రిన్‌లు ప్రదర్శించారు. మానవత్వ విలువలపై ప్రదర్శించిన స్కిట్ అందరినీ ఆలోచింపచేసింది. సౌగంధి సోలో శాస్త్రీయ నృత్యం వీక్షకులకు కనువిందు చేసింది. ఏడెనిమిది తరగతులకు చెందిన విద్యార్థుల జానపద నృత్యం సభికులను ఉత్సాహపరిచింది. తొమ్మిదో తరగతి విద్యార్థులు సందీప్, సంజయ్‌కుమార్, నవీన్,ప్రకాష్, అశోక్, హర్ష, దుర్గాసాయి, నాగసాయి, భరత్‌చంద్ర, రాకేష్, సంగీతరావు, వెంకట సాయి, యశోవర్ధన్ ప్రదర్శించిన జాలరి నృత్యం ఆకట్టుకుంది. తొమ్మిదో తరగతికే చెందిన విద్యార్థినులు ప్రదర్శించిన రీమిక్స్ డ్యాన్స్‌కు ఈలలు, చప్పట్లతో ప్రాంగణం మారుమోగింది.

విద్యార్థులు ప్రదర్శించిన మార్షల్ ఆర్ట్స్‌లో కళ్లకు గంతలు కట్టుకొని కంచి గణేష్ చేసిన నాన్‌చాక్, ఫ్లైయింగ్ కిక్, మిగతా విద్యార్థులు నిర్వహించిన మోచేత్తో, తలతో ఇంటి పెంకులను పగలగొట్టటం లాంటి విన్యాసాలు సినీ హీరోలను తలపించింది. ఆటలపోటీల్లో విజేతలైన 60 మందికి బహుమతి ప్రదానం చేశారు. మరో 15 మందికి బెస్ట్ స్టూడెంట్ అవార్డులను ప్రిన్సిపాల్ త్రిపురనాథ్, పూర్వవిద్యార్థి సందీప్ అందచేశారు. ఏఆర్ రెహమాన్ రూపొందించిన, లతామంగేష్కర్ గీతాలాపన చేసిన వందేమాతరం ప్రతి ఒక్కరి గుండెల్లో దేశభక్తిని రగిల్చింది. వందన సమర్పణను ఇస్సాక్ జోసెఫ్ నిర్వహించారు.



బంజారా నృత్యం చేస్తున్న చిన్నారులు



గీతాలు ఆలపిస్తున్న విద్యార్థులు



సర్టిఫికెట్లను అందజేస్తున్న ప్రిన్సిపాల్ త్రిపురనాథ్

## మయన్మార్ అధ్యక్షుడిగా సూకీ డ్రైవర్

**నైపిడా :** మయన్మార్ నూతన అధ్యక్షుడిగా నేషనల్ లీగ్ ఫర్ డమోక్రసీ పార్టీ అధ్యక్షురాలు ఆంగ్ సాన్ సూకీకి నమ్మకస్థుడు, ఆమె మాజీ డ్రైవర్ యు హితిన్ క్యా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి పార్లమెంట్‌లోని ఉభయసభల్లో మంగళవారం జరిగిన ఎన్నికల్లో 652 ఓట్లకు... హతిన్ క్యా 360 ఓట్లు దక్కించుకున్నారు. మయన్మార్ ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో సూకీ పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. అయితే రాజ్యాంగం ప్రకారం సూకీ అధ్యక్ష పదవికి పోటీ చేసే వీలు లేదు. దీంతో తన పార్టీ తరపున ఆమెకు అత్యంత నమ్మకస్థుడైన హితిన్ క్యాను దిగువసభ నుంచి అధ్యక్ష పదవికి ప్రతిపాదిస్తున్నట్లు ఎన్ఎల్‌డీ ప్రకటించింది. కాగా..ఎగువసభ నుంచి మరో సభ్యుడిని కూడా ఎన్ఎల్‌డీ నామినేట్ చేసింది. సైన్యం తరపున మరో సభ్యుడు బరిలో ఉన్నాడు. ఈ ముగ్గురిలో మంగళవారం ఓటింగ్ జరిపి హితిన్ క్యాను ఎన్నుకున్నారు.



యు హితిన్ క్యా

## తాజాగా మాల్యాకు ఈడీ సమన్లు

### ఏప్రిల్ 2న కోర్టుకు హాజరుకావాలని ఆదేశం

**ముంబై :** దర్యాప్తు అధికారి ఎదుట హాజరు కావడానికి తనకు మరింత గడువు కావాలన్న కింగ్‌ఫిషర్ ప్రమోటర్ విజయ్ మాల్యా విజ్ఞప్తిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మన్నించింది. ఏప్రిల్ 2న హాజరుకావాలంటూ ఈడీ సమన్లు జారీ చేసింది. ఇంతకుముందు జారీ చేసిన సమన్ల ప్రకారం మాల్యా ఈ నెల 18నే హాజరుకావాల్సి ఉంది. ఐడీబీఐ బ్యాంకు నుంచి తీసుకున్న రూ.900 కోట్ల రుణాన్ని ఎగవేసిన మాల్యాపై మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ దర్యాప్తు చేపడుతున్న సంగతి విదితమే. మాల్యా విజ్ఞప్తిని అంగీకరించిన ఈడీ దర్యాప్తునకు వ్యక్తిగతంగా హాజరుకావడం కోసం కొత్త తేదీని ఏప్రిల్ 2గా ప్రకటించింది. తాను శుక్రవారం విచారణకు హాజరు కాలేనని, వచ్చే నెల వరకు సమయం ఇమ్మని ఈ కేసుకు చెందిన దర్యాప్తు అధికారికి మాల్యా ఇ-మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. మాల్యా గ్రూపునకు చెందిన కంపెనీలు థర్ట్‌పార్టీ హక్కులు సృష్టించకుండా చూడటం కోసం ఆర్‌బీఐ, సెబీల సహాయాన్ని ఈడీ కోరింది.


సమస్యలపై స్పందించండి!

అనేక సమస్యలు ..!

మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాయా?

వాటికి తగిన పరిష్కారం మీకు లభించడం లేదా? అయితే

మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి

పరిష్కారాన్ని అందించడానికి సిద్ధమైంది

రాజధాని వార్తలు

దినికి మీరు చేయవలసింది

మీరు ఎదుర్కొంటున్న సమస్యలను ఫోటోతో ఈ క్రింది

'వాట్సప్' నెం.కు పంపించండి

9440662699













Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, APTEL 14598 / 2015.